# ప్రజా తపన

prajathapana.com


*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 137 శుక్రవారం 14 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

## మనం ఎవ్వరికి బీ టీమ్ కాదు

**ఏలూరు, జూలై 13 :**

నసేన టీడీపీకి బీ టీమ్ అనడంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన నాయకులు, మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వైసీపీ వాళ్లు జనసేనని బీ టీం అంటుంటే.. బయటి వాళ్లు అనడం వేరు .. మనవాళ్లు అనడం వేరు అంటూ జనసేన నాయకులకు ఆయన సూచించారు. బయటి వాళ్ల కంటే జనసేన నాయకులు నమ్మకపోవడం చాలా ఇబ్బంది అని.. మనవాళ్లు నన్ను సందేహిస్తారని పవన్ అన్నారు. రాజకీయాల్లో ప్రలోభాలు ఉంటాయని.. వాటిని దాటుకుని వెళ్లడమే నైతిక రాజకీయమన్నారు. సోషల్ మీడియాలో లేదా నేరుగా జరుగుతున్న దాడికి ఎదురు దాడి చేయడం నేర్చుకోవాలని జనసేన నాయకులకు పవన్ సూచించారు. 2008లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్

02

## చంద్రయాన్... ఆ పావు గంటే కీలకం

**నెల్లూరు, జూలై 13:**

జులై 14న చంద్రయాన్ 3 ఇస్రో చేపట్టనున్న చంద్రయాన్ 3 మిషన్ పై అంచనాలు పెరుగుతున్నాయి. దేశమంతా ఈ ప్రయోగంపై ఆసక్తి చూపిస్తోంది. జులై 14వ తేదీన మధ్యాహ్నం 2.35 నిముషాలకు శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగం చేపట్టనుంది ఇస్రో. చంద్రయాన్ 2కి ఇది కొనసాగింపు అని ఇప్పటికే వెల్లడించింది. 2019 సెప్టెంబర్‌లో చంద్రయాన్ 2 ప్రయోగాన్ని చేపట్టింది ఇస్రో. అయితే...ఆన్‌బోర్డ్ కంప్యూటర్, ప్రపల్షన్ సిస్టమ్‌లలో లోపాల కారణంగా అది సాఫ్ట్ ల్యాండింగ్ అవ్వలేదు. చంద్రుడి ఉపరితలంపై అది క్రాష్ అయింది. ఆ ప్రాజెక్ట్‌లో తలెత్తిన సమస్యల్ని గుర్తించిన సైంటిస్ట్‌లు ఆ సవాళ్లను అధిగమించేలా చంద్రయాన్ 3ని తెరపైకి తీసుకొచ్చారు. సేఫ్ ల్యాండింగ్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

1. చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌గా ల్యాండ్ అయ్యేలా చేయడం
2. రోవర్ సరైన విధంగా చంద్రుడిపై తిరిగేలా చేయడం
3. సైంటిఫిక్ ఎక్స్‌పెరిమెంట్స్

2020 జనవరిలో ఇస్రో తొలిసారి చంద్రయాన్ 3పై ప్రకటన చేసింది. డిజైన్‌పై పని చేస్తున్నామని, త్వరలోనే స్పేస్‌క్రాఫ్ట్ అసెంబ్లింగ్ పూర్తవుతుందని అప్పట్లో వెల్లడించింది. చంద్రయాన్ 2 కన్నా పకడ్బందీగా దీన్ని డిజైన్ చేశారు. ముఖ్యంగా ల్యాండర్ లెగ్స్‌ని మరింత దృఢంగా తయారు చేశారు. నిజానికి 2021లోనే ప్రయోగించాలని భావించినా కొవిడ్ కారణంగా వాయిదా వేయాల్సి వచ్చింది. ఇక సెకండ్ వేవ్ వల్ల మరింత జాప్యం జరిగింది.



02

## ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుబాటి పురంధేశ్వరి



02

## ఎలక్ట్రిక్ వాహనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**తిరుపతి**

ఎలక్ట్రిక్ ఫ్లీట్ను తిరుపతి లో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. భారతదేశంలో సౌకర్య వంతమైన, సరసమైన, పర్యా వరణ అనుకూల మైన ఇంటర్-సి టీ బస్సు ప్రయాణానికి భవిష్యత్ ప్రత్యా మ్నా యాన్ని అందించడానికి ఒక ముఖ్య మైన దశను ఇది సూచి స్తుంది. బెంగు ళూరు-తిరుపతి రూట్లో ఒక్కో సీటు కు 399 ధరతో ఇప్పటికే నడుస్తు న్న ఫ్రెష్ బస్సు, తమ ప్రయాణీకులకు ప్రీమియం, పర్యా వరణ అనుకూల బస్సు ప్రయాణ అనుభవాన్ని అంది స్తోంది. ఈ నెలలోనే




02

## నిమ్స్ లో రోబోటిక్ సర్జరీలు



**హైదరాబాద్, జూలై 13:**

నిమ్స్ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేవలం ప్రైవేట్ కే పరిమితం అనుకునే టెక్నాలజీ తో కూడుకున్న ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పుడు ఉచితంగా నిమ్స్ లో అందుబాటులో ఉంది. దాదాపు రూ.35 కోట్లతో ఈ పరికరాలను తీసుకొచ్చారు. అయితే ఈ రోబోటిక్ సర్జరీ ద్వారా అనేక లాభాలు ఉన్నాయి.ఎద్దైనా ఆపరేషన్ చేసేప్పుడు కోత అవసరం లేకుండా చిన్నగా 4రంధ్రాల ద్వారా ఆపరేషన్ పూర్తి అవుతుంది.పేషెంట్ కి ఆపరేషన్ టైం లో

02

## ఢిల్లీని ముంచెత్తుతున్న వరదలు

**న్యూఢిల్లీ, జూలై 13:**

దేశ రాజధాని ఢిల్లీలో వర్షాలు దంచి కొడుతున్నాయి. వరద పోటుకు యమునా ఉగ్రరూపం దాల్చింది. నీటి మట్టం గంట గంటకు పెరుగుతోంది. 45 ఏళ్ల తర్వాత నది నీటిమట్టం 208.30 మీటర్లు దాటింది. వరద పరిస్థితుల దృష్ట్యా ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది.కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) పోర్టల్ ప్రకారం పాత రైల్వే వంతెన వద్ద నీటిమట్టం ఉదయం మొదటిసారి 207 మీటర్ల మార్కును దాటింది. సాయంత్రం రికార్డు స్థాయిలో 208 మీటర్లకు చేరింది. రాత్రి 8 గంటలకు 208.30 మీటర్లకు పైగా పెరిగింది. పాత రైల్వే బ్రిడ్జిపై రాత్రి 10 గంటలకు అత్యధిక నీటి మట్టంతో కొత్త రికార్డు నమోదైందని ప్రభుత్వం తెలిపింది. 1978లో యమునా నది నీటిమట్టం 207.49 మీటర్లకు చేరింది.యమునా నది నీటిమట్టం క్రమంగా



పెరుగుతుండటంతో నది వెంబడి పలు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. దీంతో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారుబోట్ క్లబ్‌కు చెందిన 17 బోట్లు, ఇరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్ డిపార్ట్ మెంట్ కు చెందిన 28 బోట్లను సహాయక చర్యల కోసం విధుల్లో ఉంచినట్లు ఢిల్లీ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 45 బోట్లను దించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్‌కు చెందిన 12 బృందాలను రంగంలోకి దిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని కొన్ని

02



## వైసీపీకి పంచకర్ల రమేష్‌బాబు రాజీనామా

**విశాఖపట్నం**

ఎన్నికల ముందు విశాఖలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పంచకర్ల రమేష్‌బాబు రాజీనామా చేశారు. పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. పార్టీకి రాజీనామా చేసిన పంచకర్ల రమేష్ బాబు తీవ్ర ఆరోపణలు చేశారు. విశాఖలో పార్టీ విజయం సాధించాలంటే భారీ మార్పులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అలాంటి

02

# చంద్రయాన్... ఆ పావు గంటే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

అప్పటికే ప్రపల్షన్ సిస్టమ్ టెస్టింగ్ పూర్తైంది. ఇన్ని రోజుల తరవాత జులై 14న లాంఛ్ చేస్తామని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ద్వారా ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ల్యాండర్, రోవర్ మాడ్యూల్ వేరువేరుగా ఉన్న ఈ స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి సౌత్ పోల్‌కి సమీపంలో ల్యాండ్ అవ్వనుంది. ఒక లూనార్ డే అంటే మన భూమిపై 14 రోజుల పాటు అక్కడ ఆపరేట్ అవుతుంది. చంద్రయాన్ 2 ట్రాజెక్టరీలోనే చంద్రయాన్ 3 కూడా కొనసాగుతుంది. ప్రపల్షన్ మాడ్యూల్ భూమి చుట్టూ పలుసార్లు తిరిగి చంద్రుడిపై దిగుతుంది. చంద్రుడిపై గ్రావిటీకి తగ్గట్టుగా మాడ్యూల్ మెల్లగా కిందకు దిగుతుంది. ల్యాండర్ విడిపోతుంది. లాంఛ్ అయినప్పటి నుంచి సరిగ్గా నెల రోజుల తరవాత చంద్రుడిపై మాడ్యూల్ దిగుతుంది. ఇస్రో అంచనాల ప్రకారం ఆగస్టు 23-24 వ తేదీల్లో అది ల్యాండ్ అవుతుంది. అయితే..చంద్రుడిపై సన్‌రైజ్ ఎలా ఉందన్న దానిపైనే ల్యాండింగ్ ఎప్పుడవుతుందన్నది ఆధారపడి ఉంటుంది. సన్‌రైజ్‌లో ఆలస్యం జరిగితే..ల్యాండింగ్ కూడా లేట్ అవుతుంది. అదే జరిగితే...ఇస్రో ల్యాండింగ్‌ని సెప్టెంబర్‌కి రీషెడ్యూల్ చేస్తుంది. కానీ...ఈ మిషన్‌లో అసలైన క్రూషియల్ పాయింట్ ఇదే. ల్యాండింగ్‌కి కనీసం 15 నిముషాల సమయం పడుతుంది. అందుకే...ఇస్రో మాజీ ఛైర్‌పర్సన్ కే శివన్ "15 మినిట్స్ ఆఫ్ టెర్రర్" అని డిఫైన్ చేశారు. ఒక్కసారి సేఫ్‌గా ల్యాండ్ అయిన తరవాత ల్యాండర్ నాలుగు సైంటిఫిక్ పేలోడ్స్‌ని చంద్రుడి ఉపరితలంపై డిస్ప్లేయ్ చేస్తుంది. అవే చంద్రుడిపై ఉన్న వాతావరణ పరిస్థితులను స్టడీ చేస్తాయి. ఈ మాడ్యూల్‌లో పరికరం అమర్చి ఉంటుంది. భూమి ఎంత కాంతిని రిఫ్లెక్ట్ చేస్తుంది..? ఎంత ఎమిట్ చేస్తోంది..? అనే డేటాని ఈ పరికరం సేకరిస్తుంది. ఇక రోవర్ ప్రగ్యాన్ కెమికల్ టెస్ట్‌ల ద్వారా లూనార్ సర్‌ఫేస్‌పై పరిశోధనలు చేపడుతుంది.

చెంగాలమ్మ సెంటిమెంట్ ఏంటంటే

జులై 14వ తేదీ కోసం యావత్ దేశం వేయి కళ్లతో ఎదురు చూస్తోంది.. మరికొన్ని గంటల్లో అద్భుతం సాకారం కానుంది. చంద్రయాన్ -3 ప్రయోగం కోసం దేశం మొత్తం శ్రీహరి కోటవైపు చూస్తోంది. 14వ తేదీన మధ్యాహ్నం 2.35 గంటలకు జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ ఎంకే-3 సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇందుకోసం ఇప్పటికే ఇస్రో అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రయోగాన్ని కచ్చితంగా విజయవంతం చేయాలని అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇదిలా ఉంటే ఇస్రో ఏ ప్రయోగాన్ని చేపట్టినా, ముందు ఒక ఆలయాన్ని సందర్శించడం ఆనవాయితీగా వస్తోంది.అదే తిరుపతి జిల్లాలోని సూళ్లూరు పేట పట్టణంలోని చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శిస్తుంటారు. ఈ ఆనవాయితీ దశాబ్దాల నుంచి వస్తోంది. అంతరిక్ష ప్రయోగాలు విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్‌తో పాటు మరికొందరు అధికారులు ఈ ఆలయాలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. చెంగాళమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాతే రాకెట్ ప్రయోగాలు చేపట్టడం ఇస్రోకు ఒక సెంటిమెంట్. ఇటీవల ఇస్రో చేపట్టి ఖూఒఅ-అ55 రాకెట్ ప్రయోగానికి కూడా ముందు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇస్రో తాజాగా చేపడుతోన్న చంద్రయాన్-3 ప్రయోగం నేపథ్యంలో కూడా ఇస్రో ఛైర్మన్ చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించనున్నారు. ఇంతకీ శాస్త్రవేత్తలు ఈ ఆలయాన్ని ఎందుకు దర్శిస్తారు.? ఈ ఆలయం చరిత్ర ఏంటి.? లాంటి ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. .తిరుపతి జిల్లా, తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన సూళ్లూరు పేటలో ఉందీ ఆలయం. ఈ ఆలయానికి కొన్ని వందల ఏళ్ల చరిత్ర ఉంది. ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. ఈ ఆలయానికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉంది. పదో శతాబ్దకాలంలో పశువుల మేతకు తీసుకెళ్లిన కొందరు యువకులు పవిత్ర కళంగి అనే నదిలో ఈతకు వెళ్లారని, నీటి ప్రవాహం ధాటికి కొట్టుకుపోతూ ఒక శిలను పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డారంటా.. అనంతరం ఆ యువకులంతా ఆ శిలను బయటకు తీసి ఒడ్డు మీద ఉన్న ఓ చెట్టు వద్దకు చేర్చారు. యువకులు ఆ శిలను పడుకోబెట్టగా తిరిగి ఉదయం వచ్చే చూసే సరికి నిలబడి కనిపిచింది. దీంతో ఆశ్చర్యానికి గురైన గ్రామస్థులు.. ఆ మహిషాసురమర్ధనియే స్వయంభుగా వెలిసిందని భావించి.. విగ్రహాన్ని గ్రామంలోకి తీసుకెళ్లి నిర్మించారని చెబుతారు.

# మనం ఎవ్వరికి బీ టీమ్ కాదు

(మొదటిపేజీ తరువాయి)

ఫోర్స్ ప్రారంభించానన్న పవన్.. అప్పటికి రాజకీయ పార్టీ ప్రారంభం కాలేదని తెలిపారు. తర్వాత మొదలైన పార్టీని జాతీయ పార్టీలో కలిపేస్తే తాను ఒక్కసారి కూడా ఢిల్లీ వెళ్లలేదన్నారు. ఒక సిద్ధాంతాన్ని నమ్మితే చచ్చే వరకు అది కొనసాగించడమేనని.. పార్టీని నడపడానికి వేల కోట్లు ఉంటే సరిపోదన్నారు. ఐదేళ్లకొకసారి సిద్ధాంతాలు మార్చుకునే పార్టీ జనసేన కాదంటూ పవన్ వ్యాఖ్యానించారు. పంచాయతీ వ్యవస్థ ఉన్నప్పుడు గ్రామ సచివాలయాలతో పని ఏంటని ఆయన ప్రశ్నించారు. సీఎం జగన్‌ను జగ్గు భాయ్ అని పవన్ సంభోదించారు. జగ్గు భాయ్ ఆంధ్రప్రదేశ్ మనదనే భావనలో ఉన్నారని.. త్వరలోనే ఆ భావన తీసేస్తామన్నారు. సగటు భారతీయుడు, సగటు తెలుగువాడిలో ధైర్యం పోయిందని.. ఉదాసీనత పెరిగిపోయిందని ఆయన అన్నారు. తప్పు చేసిన వారికి ఎవరికైనా శిక్ష పడాలన్నారు. తాను విడాకులు ఇచ్చినా తన పెళ్లిళ్ని జగన్ వదలలేదని.. జగన్ పట్టించుకోవాల్సింది పాలసీల గురించి అని ఆయన పేర్కొన్నారు.నవరత్నాలు అంటే కెమెరాలు పెట్టడం తప్ప ఇంకేం లేదని విమర్శించారు. మధ్యతరగతి మనసు నుంచి ఇంకా బయటికి రాలేదని.. మధ్యతరగతి మనసు తనకు ఇష్టమని పవన్ తెలిపారు. కోటి రూపాయలు ఎవరికైనా ఇచ్చేస్తాను.. నాకోసం పదివేలు ఖర్చు పెట్టుకోవాలంటే పది సార్లు ఆలోచిస్తానన్నారు. నన్ను, నా వాళ్ళను అంటే నాకు కోపం రాదన్న పవన్.. పోలీస్ అధికారి జనసేన నాయకుల్ని చెంప దెబ్బలు కొడితే కోపం వస్తుందన్నారు. జన సైనికులపైన పోస్టులు పెడితే కోపం వస్తుందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఇష్టానుసారం సంతకాలు పెట్టారని, ఆయనను అందరూ దేవుడన్నారని పవన్ తెలిపారు. ఆయన వల్ల అంతమంది ఐఏఎస్ అధికారులు జైలులో ఎందుకు ఉన్నారని పవన్ ప్రశ్నించారు. ఆయన అక్రమాలు చేశారని పవన్ ఆరోపించారు. ఆయన జేబులో డబ్బులు కాదు.. కొడుక్కి కూడా డబ్బులు ఇచ్చారన్నారు. ఆయన కొడుకు సీఎం అయ్యారు ఐఏఎస్ జైల్లోకి వెళ్లారని పవన్ ఆరోపణలు చేశారు. ప్రభుత్వం మారిన రోజున కొత్త చట్టాలు వస్తే డిజిటల్ ప్రొటెక్షన్ బిల్లు ఆధారంగా తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్-విజ యవాడ మార్గం లో కూడా కంపెనీ తమ సేవలను ప్రారంభించనుంది.

**శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో అంతర్జాతీయ ప్రమాణాలు**

**- పేదలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు అభినందనీయం**

**- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు ఉన్నాయని, ఇక్కడ నిరుపేద చిన్నారులకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిని మంత్రివర్యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ నితిన్ గడ్కరీ మీడియాతో మాట్లాడుతూ గుండె, ఊపిరితిత్తులు తదితర అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చెన్నై, హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇవి ఎంతో ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకు దాదాపు 1600 గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఉచితంగా చేశారని, దీన్ని భగవంతుని సేవగా అభివర్ణించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేస్తున్న టీటీడీ యాజమాన్యానికి, ఆసుపత్రి డాక్టర్లకు అభినందనలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా అవయవమార్పిడికి సంబంధించిన డాక్టర్ల కొరత ఉందని, మరింత మందికి శిక్షణ అవసరమని చెప్పారు. ముందుగా ఆసుపత్రిలోని ఐసియు, ఔట్‌పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులను కేంద్రమంత్రివర్యులు పరిశీలించారు.

# ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుబాటి పురంధేశ్వరి

**విజయవాడ జూలై 13**

ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని బీజేపీ పార్టీ కార్యాయలంలో ఏపీ బీజేపీ నూతన అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకున్న పురంధేశ్వరికి బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి), మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఘన స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో గజమాలతో బీజేపీ నేతలు స్వాగతం చెప్పారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి భారీ ర్యాలీతో ఏపీ బీజేపీ చీఫ్ బీజేపీ పార్టీ ఆఫీస్‌కు చేరుకున్నారు. బీజేపీ పార్టీ ఆఫీస్ వద్ద కూడా బాణాసంచాతో పురంధేశ్వరికి బీజేపీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం ఏపీ బీజేపీ అధ్యక్షురాలికి పురంధేశ్వరి బాధ్యతలు స్వీకరించే కార్యక్రమం జరిగింది. అనంతరం పురంధేశ్వరికి బీజేపీ నేతలు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ.. తనను రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు.

**పోలవరంపై పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు...**

బీజేపీ ఏపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే జగన్ సర్కార్‌పై పురంధేశ్వరి ధ్వజమెత్తారు. పోలవరంపై కీలక వ్యాఖ్యలు చేసారు. పోలవరంపై కేంద్రం ఎక్కడా జాప్యం చేయలేదని స్పష్టం చేశారు. ఇటీవల రూ.12 వేల కోట్లు పోలవరంకి కేంద్రం ఇచ్చిందన్నారు. పోలవరం మీరు కట్టకుంటే కేంద్రానికి అప్పచెప్పాలన్నారు. పోలవరం విషయంలో కేంద్రం ఎప్పుడూ వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇప్పటిదాకా బిల్లులు చెల్లించలేదని మండిపడ్డారు. బీజేపీ.. అభివృద్ధికి పెద్దపీట వేసే పార్టీ అని.. అవినీతిని వ్యతిరేకించే పార్టీ అని అన్నారు. ఏపీలో బీజేపీ అన్ని విధాలా సహకారం అందించిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అందించిన సహకారం ఎలాంటిదో చూడాలన్నారు. ఏపీలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కేంద్రం చలవతోనే రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయన్నారుజాతీయ రహదారులు 8623 కిలో మీటర్ల నిర్మాణాలకు రూ.1 లక్షా 15 వేల కోట్లు కేంద్రం కేటాయించిందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రహదారులు వేసిందో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రోడ్ల పరిస్థితి ప్రజలందరికీ తెలుసన్నారు. ఏపీ డివిజన్ యాక్ట్ ప్రకారం రెండేళ్లలోనే జాతీయ విద్యాసంస్థలన్నీ కేంద్రం ఏపీలో నిర్మించిందన్నారు. ఎయిర్ పోర్టుల విస్తరణను కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఏపీలో అభివృద్ధి జరిగిందన్నారు. విజయవాడ ఎయిర్‌పోర్టు విస్తరణ, పలు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. పెట్టుబడులు రాష్ట్రానికి రావడం లేదని.. ఉన్నవి తరలిపోతున్నాయని పురంధేశ్వరి వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలోని నిమ్స్‌ను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్ఆర్‌జీపీ కింద 2022 - 23 వరకు 8 వేలకు కోట్లకు పైగా వచ్చాయన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మందికి ఉచిత బియ్యం అందుతోందన్నారు. ఈ ఏడాది బియ్యం ద్వారా 10 వేల కోట్లకు పైగా రాష్ట్రానికి అందిందని తెలిపారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రూ.12 వేలు ఇస్తామన్నారని.. దానిపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇస్తున్న రూ.6 వేలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. రైతులను సీఎం మోసం చేయడం కాదా అంటూ మండిపడ్డారు. రైల్వేలో 72 స్టేషన్ల అభివృద్ధికి కేంద్రమే సహాయ సహకారాలు అందించిందన్నారు. ఏపీ ప్రభుత్వం సహకరిస్తే అన్ని అభివృద్ధి చెందుతాయని... లేకుంటే పెండింగ్‌లో ఉన్నవి పెండింగ్‌లోనే ఉండిపోతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.46,836 కోట్లు గ్రాంట్లు ద్వారా రాష్ట్రానికి అందిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నెరుగా సర్పంచ్‌ల అకౌంట్‌లలోకి నిధులు విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించలేని పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు. మహిళలు మొబైల్ ఊపడానికే తప్ప దిశా ఎందుకు పనికిరావడం లేదని విమర్శించారు. విశాఖలో ఎంపీ కుటుంబానికే రక్షణ లేదన్నారు. నాసిరకం మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తోందని మండిపడ్డారు.

నాణ్యత లేని బ్రాండ్లను విక్రయిస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లడం లేదా అంటూ నిలదీశారు. మద్యం బ్రాండ్ల ద్వారా 20 శాతం ఓనర్‌కు వెళితే 80 శాతం ప్రభుత్వానికి వస్తుందరి.. అందులో 25 శాతం బిల్లులే లేవని అన్నారు. మైనింగ్ వ్యాపారులపై దాడులు చేయించి తనకు అనుకూలంగా ఉన్నవారికి ఇప్పించుకుంటూ దోచుకున్నారని ఆరోపించారు. ఇసుక లోడ్ కొనాలంటే రూ.40 వేలని.. ఇసుక ద్వారా జరుగుతున్న అవినీతిని ఒక సంస్థకు కేటాయిస్తూ దోచుకున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియా రాష్ట్రంలో నడుస్తోందన్నారు. విశాఖలో ఒక వ్యక్తి ల్యాండ్ కబ్జా చేస్తే.. కడప నుంచి వచ్చిన వారు బెదిరిస్తే.. కోర్టుకు వెళ్లి గెలిచి తన ల్యాండ్ గెలుచుకున్నారని తెలిపారు. ఎక్కడ భూమి కనబడితే అక్కడ కబ్జా చేస్తున్నారని ఏపీ బీజేపీ చీఫ్ విమర్శించారు.

# వైసీపీకి పంచకర్ల రమేష్‌బాబు రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి వైసీపీలో లేదని వాపోయారు. ఫెయిల్యూర్ లీడర్‌గా ఉండేందుకు తాను సిద్ధంగా లేనని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. పార్టీలో ఎలాంటి పనులు చేయాలన్నా తనకు స్వేచ్ఛ లేదన్నారు పంచకర్ల రమేష్‌బాబు. సామాజీక వర్గాల మీటింగ్స్ వద్దని చెబుతున్నారని ఆరోపించారు. విశాఖ పార్టీలో ఉన్న సమస్యలు చెబుదామని ఎంతగా ప్రయత్నించినా పార్టీ అధ్యక్షుడు జగన్ దృష్టికి తీసుకెళ్లలేకపోయానన్నారు. ఏ నియోజకవర్గంలో సమస్యలు గురించి ప్రస్తావించినా ఇంఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి ఆ స్థానిక ఎమ్మెల్యేలకు అనుకూలంగా మాట్లాడతారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో విశాఖలో మెజార్టీ సీట్లు గెలుచుకోవాలంటే వైఎస్ఆర్ సీపీలో ప్రక్షాళన అవసరమని అభిప్రాయపడ్డారు పంచకర్ల రమేష్‌బాబు. కఠిన నిర్ణయాలు అవసర మని అన్నారు. ఇలా అందర్నీ సమర్థించుకుంటూ పోతే ప్రక్షాళన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అందుకే పార్టీని వీడుతున్నట్టు లెటర్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతానికి వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేశానని.. భవిష్యత్ కార్యచరణపై ఇంకా ఆలోచించలేదన్నారు పంచకర్ల రమేష్‌బాబు. త్వరలోనే అనుచరులతో సమావేశమై నిర్ణయం తీసుకుంటాని తెలిపారు. అప్పుడే భవిష్యత్ కార్యచరణపై స్పందిస్తానన్నారు. వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేసిన పంచకర్ల రమేష్‌బాబు జనసేనవైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఆయన తన అనుచరులతో వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు సమాచారం. పంచకర్ల రమేష్‌బాబు రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో ప్రజారాజ్యం తరఫున పెందుర్తి నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. తర్వాత పరిస్థితుల్లో వచ్చిన మార్పు కారణంగా టీడీపీలో చేరారు. ఆ పార్టీ టికెట్‌పై 2014లో పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యే అయ్యారు. రెండోసారి యలమంచిలి నుంచి పోటీ చేశారు. 2019 కూడా టీడీపీ తరఫున అదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత మూడేళ్ల క్రితం వైఎస్ఆర్‌సీపీ కండువా కప్పుకున్నారు. జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఇప్పుడు ఆ పార్టీకి కూడా రాజీనామా చేశారు.

# ఢిల్లీని ముంచెత్తుతున్న వరదలు

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలను గురువారం మూసివేయాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) విద్యాశాఖ నిర్ణయించింది. ఢిల్లీలో వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సివిల్ లైన్స్ జోన్ లోని లోతట్టు ప్రాంతాల్లోని 10 పాఠశాలలు, షహదారా సౌత్ జోన్ లోని ఆరు పాఠశాలలు, షహదారా నార్త్ జోన్ లోని ఒక పాఠశాలను మూసివేయాలని ఎంసీడీ విద్యాశాఖ నిర్ణయించింది. ఈ పాఠశాలల విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు నిర్వహించనున్నారు.. ఢిల్లీ ప్రభుత్వం నది కరకట్టలను బలోపేతం చేస్తోందని, వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను ఖాళీ చేయిస్తోందని రెవెన్యూ మంత్రి అతిషి చెప్పారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ హెచ్చరికలు జారీ చేసింది. యమునా నదిలో వరద పరిస్థితి కారణంగా ప్రజలు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్



1077ను సంప్రదించాలని అథారిటీ జారీ చేసిన సలహాలో పేర్కొందియమునా నది నీటి మట్టం రాత్రి 206 మీటర్ల మార్కును దాటింది, వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. రోడ్డు అండ్ రైలు రాకపోకల కోసం పాత రైల్వే వంతెనను మూసివేశారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఢిల్లీ జలవనరుల శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియాకు తెలిపారు. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఢిల్లీలో యమునా నది నీటిమట్టం అనూహ్యంగా పెరగడానికి పూడిక పేరుకుపోవడం, నదీ గర్భం పెరగడమే కారణమని దక్షిణాసియా నెట్ వర్క్ ఆన్ డ్యామ్స్, రివర్స్, పీపుల్ (ఎస్ఏఎన్ఆర్పీ) అసిస్టెంట్ కోఆర్డినేటర్ భీమ్ సింగ్ రావత్ తెలిపారు. వజీరాబాద్ నుంచి ఓఖ్లా వరకు 22 కిలోమీటర్ల పొడవునా పూడికతీత, 20కి పైగా వంతెనలు, మూడు బ్యారేజీలు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయి. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నదిలో నీటిమట్టం పెరిగింది. వాయవ్య భారతంలో వారాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# నిమ్స్ లో రోబోటిక్ సర్జరీలు

(మొదటిపేజీ తరువాయి)

రక్తం కూడా అవసరం లేదు. ఈ రోబో చేసే ఆపరేషన్‌లో ఖచ్చితత్వం,సక్సెస్ రేట్ కూడా ఎక్కువే అంటున్నారు వైద్యులు. అయితే రోబోటిక్ సర్జరీలో కేవలం నాలుగు రంధ్రాలే వేయడం జరుగుతుంది. ఒక కెమెరా, లైట్‌తో సహా పరికరాలుంటాయి. ఇవన్ని సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటాయి. కాబట్టి ఏ ప్రదేశాన్ని వైద్యుడు స్పష్టంగా చూడాలనుకుంటే దాన్నే చూడగలుగుతారు. దీంతో ఆపరేషన్ లో ఖచ్చితత్వం పెరుగుతుంది. ఈ రోబో సర్జరీ యంత్రంతో ఆపరేషన్ టైం లో పేషెంట్ దగ్గర ఎవరు లేకుండా కన్సోల్ ఆపరేట్ చేస్తూ ఆపరేషన్ పూర్తి చేయవచ్చు. ఈ రోబోటిక్ ఆపరేషన్ థియేటర్‌లో పేషెంట్ కన్సోల్,సర్జన్ కన్సోల్‌లు రెండు, ఆపరేషన్ పరికరాల్లో ఉన్న కెమెరా వ్యూ కోసం ఒక మానిటర్ ఉంటాయి. ఇందులో ఉపయోగించే కెమెరా 16రెట్లు మాగ్నిఫై చేసి చూడగలిగే అవకాశం ఉంటుంది. దీంతో చిన్న సమస్య అయినా సర్జన్ కనిపెట్టడానికి వీలు ఉంటుంది.

యూరినరీ బ్లాడర్, రెక్టమ్ క్యాన్సర్ తో పాటు

# బీడి కార్మికులకు వెయ్యి బీడీలు చుట్టడానికి 500/- రూపాయలు ఆర్థికంగా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి-కామనురు శ్రీనివాసులురెడ్డి

**నెల్లూరు ( ప్రజా తపన )జూలై 13**




నగరంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు గురువారం జరిగిన బీడీ కార్మికుల సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ బీడీలు చుట్టడానికి కార్మికులకు ప్రభుత్వం 500 రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని కామనూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా బీడి కార్మికులకుగుర్తింపు కార్డు ఇవ్వాలి. పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, బోనస్ అమలు చేయాలి ఈ రోజు నెల్లూరు జిల్లాలో జరగిన రాష్ట్ర కమిటి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి
ముఖ్యఅతిథి విచ్చేసిన దెబాషిస్ రాయ్ ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు ప్రధానకార్యదర్శి హాజరయ్యారు, ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బీడీ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అతి తక్కువ వేతనాలతో బీడీలు చుడుతూ యజమానులకు ఎక్కువ లాభాలు సంపాదించి పెడుతున్నారు. రాష్ట్రంలో బీడీ కార్మికులు ఎక్కువగా రాయలసీమ జిల్లాలలోని తాడిపత్రి, కదిరి, అమరాపురం, రాయచోటి, కమలాపురం, కడప, తిరుపతి, చిత్తూరు, కర్నూలు, నంద్యాలంతో పాటు నెల్లూరు, బాపట్ల జిల్లా వేటపాళ్యం మరియు ఎ ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు లో పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికమంది. మైనార్టీ, దళిత వర్గాలకు చెందిన మహిళలు బీడిరంగంలో 30 వేల మంది రాష్ట్రలో పనిచేస్తున్నారు. వీరందరు ఇళ్లల్లో వుంటూ పనిచేస్తున్నారు. కార్మికులకు సంఘం లేక ఐక్యత లేనందున, సంఘటిక శక్తి లేకపోవడం వలన ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రాలేక పోతున్నారు. బీడీ కార్మికులు సంఘటికం అయ్యేందుకు సంఘం ఎంతో తోడ్పడుతుంది. బీడీ కార్మికులందురు సంఘంలో సభ్యులుగా చేరాలని కోరుతున్నాం.

రెక్కాడితే గానీ డొక్కాడని బీడీ కార్మికులు గంటల కొద్ది కూర్చొని బీడీలు చుట్టేదానివల్ల మోకాళ్లు, నడుము, వీపు నొప్పులతో ఆస్మా, క్షయ గర్భసంచి వ్యాధిలతో బాధపడుతున్నారు. ఇతర ఉపాధి పనులు లేనందువల్ల వేరే గత్యంతరం లేక కార్మికులు పనిచేస్తున్నారు. రోజుకు 10 గంటలు పనిచేస్తే 700 నుండి 1000 బీడీలు మాత్రమే తయారు చేస్తారు. నిత్యావసర సరుకులు ఎ రోజుకు రోజుకు పెరుగుతున్నా బీడీ కార్మికులకు కూలీలు మాత్రం పెరగడం లేదు. నాసిరకం బీడి ఆకు ఇచ్చి తక్కువ బీడీలు తయారు చేశారని ఇచ్చే కూలీలో కోత పెట్టడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. బీడి కార్మిక చట్టాల ప్రకారం 1000 బీడీలు చుట్టడానికి కావాల్సిన ఆకు, పొగాకు ఉచితంగా దారం ప్రతి కార్మికురాలికి, కార్మికునికి ఫోటో అతికించిన గుర్తింపుకార్డు, హెరీమ్వర్కర్ లాగ్ బుక్, ప్రావిడెంట్ ఫండ్, వైద్య సౌకర్యం బోనస్ అమలు చేయాల్సిన బీడీ ఫ్యాక్టరీల యజమానులు చట్టాలను లెక్కచేయడం లేదు,బీడీ కార్మిక సంక్షేమ నిధుల నుండి పక్కాఇల్లు, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు కూడా అరకొర ఎ అమలౌతున్నాయి. పేదరికంలో జీవిస్తున్న బీడి కార్మికులకు అండగా నిలబడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అండగా వుంటూ కూలీ రేట్లను ఇప్పటివరకు పెంచలేదు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రింది చర్యలు చేపట్టాలి.
1000 బీడీలు చుట్టేందుకు 500/- లు కూలీ ఇవ్వాలి. బీడీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ హాస్పిటల్లో డాక్టర్, ఫార్మసిస్టు, నర్సు, అటెండర్ను నియమించాలి. తగినంత మందులు ఏర్పాటు చేయాలి.
1966 బీడీ కార్మిక చట్టాన్ని అమలు చేయాలి. యజమానితో సంబంధం లేకుండా బీడీ తయారీలో పాల్గొన్న కార్మికులందరికి
గుర్తింపు కార్డు ఇవ్వాలి. పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, బోనస్ అమలు చేయాలి. జి.ఎస్.టి. రద్దు చేయాలి.
ప్రతి బీడీ కార్మిక కుటుంబానికి 2 గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి. ప్రతి బీడీ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు చైతన్య, రామాంజనేయులు, అజయ్ కుమార్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో రైతులకు రక్షణ ఎక్కడ..

**ౖతన్నలకు గిట్టుబాటు ధర ఎక్కడ.....**

**దళారుల మధ్య మోసపోతున్న రైతన్నలు.**

**ఆర్.బి.కె కేంద్రాల వల్ల రైతన్నలకు ఉపయోగం లేదు.**

**టిడిపి సీనియర్ నేత పి.జె.ఆర్ ధ్వజం..**

**అనంతపురం తపోవనం ( ప్రజా తపన )జులై 13**



పట్టణంలో తపోవనం కాలనీలో పిజిఆర్ కార్యాలయం నందు గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రైతన్నలకు రక్షణ కరువైందని రైతన్నల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని దళారుల మధ్య రైతన్నలు మోసపోతున్నారని వైసీపీ ప్రభుత్వం పై పెరుమాళ్ళ జీవానంద రెడ్డి ధ్వజమెత్తారు. గుంతకల్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పీజేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం ఏర్పాటు చేసిన పార్టీ మా పార్టీ అని వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పుకుంటూ వస్తున్నారు కానీ వాస్తవాలలోకి వెళితే రైతన్నలకు పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధరలు కల్పించలేదని ఎద్దేవా చేశారు. అలాగే ధరలు ఉంటే దళారుల మధ్య రైతన్నలు మోసపోతున్నారన్నారు. రైతన్నలు పండించిన పంటలను రైతన్నల రక్తం పిండి పండించిన పంటను దొంగలిస్తుంటే వైసిపి ప్రభుత్వం ఏమి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల దినోత్సవం సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గంలో నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం కింద అకౌంటులలో డబ్బులు వేస్తామని చెప్పిన జగన్ రెడ్డి బటన్ నొక్కినప్పటికీ ఇంతవరకు రైతన్నల అకౌంట్లో నగదు జమ కాలేదన్నారు. నష్టపరిహారం కింద కొంతమంది రైతన్నల పేరు మాత్రమే ఉన్నాయన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న మద్యపాన నిషేధం నవరత్నం మరిచి మద్యం అమ్మకాల మీద అప్పు తెచ్చుకున్న ఘనత జగన్ రెడ్డికి దక్కిందన్నారు. మద్యం అమ్మకాలు చేసుకుంటున్న మీరు ప్రజల ఆరోగ్యాలని కాపాడుతారా అని అన్నారు. చదువుకుంటున్న కుటుంబానికి ఒకరికి అమ్మ ఒడి కింద నగదు ఏస్తానని జగన్ రెడ్డి బటన్ నొక్కి నప్పటికి ఇంతవరకు కొంతమందికి అమ్మ ఒడి డబ్బులు పడలేదన్నారు. అకౌంటులలో పడిన అమ్మ ఒడి డబ్బులు 2000 రూపాయలు పట్టుకొని 13000 రూపాయలు మాత్రమే బ్యాంకు ఖాతాలో జమ చేశారు . కేంద్ర ప్రభుత్వం ప్రజలు వలసలు పోకూడదని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకాన్ని ఏర్పాటు చేసి ఉపాధి హామీ కింద పని కల్పిస్తూ ఉంది. ఉపాధి హామీ పథకం డబ్బులు కూడా వాడుకుంటున్న ఘనత జగన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈరోజు చూస్తే డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్ రెడ్డి గద్దెనెక్కి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలు ఇచ్చిన పథకాల ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మనమందరం కలిసి నారా చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పేర్కొన్నారు.

# తెలుగు భాష, సాహిత్య, సాంస్కృతిక వికాసానికి దిక్సూచి కొమర్రాజు

**ప్రజా తపన. విశాఖపట్నం**







ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యం లో తెలుగు భాష,సాహిత్య,చరిత్ర పరిశోధనా పితామహుడు శ్రీ కొమర్రాజు వేంకట లక్ష్మణరావు శత వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడింది.ముందుగా కొమర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన కొమర్రాజు వెంకట లక్ష్మణ రావు మనవడు ఆంధ్ర విశ్వకళాపరిషత్ రాజనీతి శాస్త్ర విశ్రాంతాచార్యులు ఆచార్య కొమర్రాజు రవి మాట్లాడుతూ కొమర్రాజు భాష ,సాహిత్య , చరిత్ర పరిశోధనలకే పరిమితం కాలేదని సంఘసంస్కరణ దృక్పథం తో స్త్రీ విద్య కోసం పాటు పడ్డారని తన సోదరి చదువుకే కాక ఆనాటి సమాజంలో స్త్రీలందరూ చదువుకొని సమాజశ్రేయస్సుకు పాటుపడాలని ఆకాంక్షించారన్నారు.ఆయన నిమ్న,బడుగు, బలహీన అట్టడుగు వర్గాల ప్రజల తరుపున రచనలకు పూనుకున్నారన్నారు.స్త్రీ ల కోసం ,వితంతు పునర్వివాహాల కోసం ,దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడని వారి కుటుంబంలో జన్మించటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన బివికె కళాశాల తెలుగు విశ్రాంతాచార్యులు డా దామెర వెంకట సూర్యారావు ప్రసంగిస్తూ సమాజ పోకడను చిన్ననాటి నుండే గ్రహించి విద్యార్థి దశలోనే సమాజాన్ని మేల్కొల్పి జాతిని జాగృత పర్చిన వైతాళికుడు కొమర్రాజని మునలిమొగుడు పడుచుపెళ్ళాం వంటి కథలు వ్రాసి ఆనాటి సమాజ స్థితిగతులను కళ్ళకు కట్టినట్లు చూపారని ఆ కథ చదివి ఎంతో మంది ముసలి వాళ్ళు అది తమ జీవిత ఇతివృత్తమని భ్రమించి ఆయనపై తగాదాకు వచ్చారంటే ఆయన రచనా విధానంలో వాడి వేడి అర్థమవుతుందన్నారు. ఆ విధంగా సాహిత్యం ద్వారా సమాజాన్ని చైతన్యం చేయటమే తన లక్ష్యం గా చేసుకొని రచనలుచేసి సమాజాన్ని మేల్కొల్పారన్నార.మనిషి ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదని సమాజానికి ఎం చేశామన్నదే ప్రధానం అని నమ్మిన వ్యక్తి కొమర్రాజని కొనియాడారు.తన రచనల్లోనూ,వ్యవహార శైలిలోనూ భిన్నమార్గాలను అవలంభించి శాస్త్రీయ దృక్పథంతో సాంస్కృతిక వారసత్వాన్ని అందించిన మహనీయుడన్నారు.తెలుగు నాట విజ్ఞాన వీచికలను ప్రసరింపజేసిన గొప్ప వ్యక్తని ,రెండు దశాబ్దాలు మహారాష్ట్ర లో ఉన్నా తన ప్రాంతాన్ని,భాషను మర్చిపోకుండా చరిత్ర ,భాషా,వైజ్ఞానిక శాస్త్రాలపై మాతృభాషలో రచనలు చేసి మాతృభాషాభిమానాన్ని తన గుండెలనిండా నింపుకున్న దేశాభిమాని అని కితాబిచ్చారు.దక్షణ భారతదేశంలో విజ్ఞాన సర్వస్వం అనే ఆలోచనకు ఆద్యుడు కొమర్రాజని, హైదరాబాద్ లోనూ,మద్రాస్ లోనూ అనేక సంస్థలు స్థాపించి భాషా,సాహిత్య,సాంస్కృతిక పునర్జీవన వికాసానికి నిరంతరం పరితపించిన యోధుడన్నారు.సమాధుల మీద పునాదులు నిర్మిస్తే సమాజాభివృద్ధి జరగదని చరిత్ర,భాషా,సాహిత్య,సాంస్కృతక పునాదులపై సమాజాన్ని నిర్మించాలని కలలుగని ఆ కలలను సాకారం చేసి చూపిన కృషీవలుడు,కార్యసాధకుడు కొమర్రాజన్నారు .ప్రధాన వక్తగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ తెలుగు సాంస్కృతిక పునర్జీవనంలో కొమర్రాజు పాత్ర చాలా గొప్పదని,తెలుగు భాషపై,సాహిత్యంపై,పరిశోధనపై చెరగని ముద్రవేసారని,,జ్ఞానమొక్కటి వెలిగి నిలుచును అని గురజాడ అప్పారావు చెప్పినట్లు కొమర్రాజు చరిత్రగర్భంలో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని ఆయన ఒక వ్యక్తిగా గాక సమూహ శక్తిగా వ్యవస్థగా నిలబడ్డారని,మరణం తర్వాత కూడ జీవించే ఉన్నారని,ఆయన ఒక గొప్ప విజ్ఞానగని అని నడుస్తున్న విజ్ఞాన సర్వసర్వం అని ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.మరొక వక్తగా విచ్చేసిన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ సంఘసంస్కర్తల బాటలో నడిచి సమాజ ఉద్ధరణ కు పూనుకున్న మహామనీషి కొమర్రాజని ప్రశంసించారు .ఆయన రచనల్లో శివాజీ చరిత్ర,హిందూ మహాయుగం,మహమ్మదీయ యుగం,హైందవ చక్రవర్తులు,మూడు విజ్ఞాన సర్వస్వాల సంపుటాలు, లక్ష్మీనారాయణ వ్యాససంపుటాలు,తెలుగు భాషా తత్త్వం వంటి గ్రంథాలు వేటికవే ప్రత్యేకమైన, విశిష్టమైన స్థానం సంపాదించుకున్నాయని, ఆయన ప్రతిభకు సాహిత్యానికి అవి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయన్నారు .నిజమైన చరిత్రను నిగ్గుతేల్చి చరిత్రకు ఒక కొత్తమార్గానికి దారులు ఏర్పరిచిన మహోన్నత మానవతామూర్తి కొమర్రాజని ఆయన జీవితం నేటి యువతకు ఒక సందేశం,స్ఫూర్తి ప్రధాతమైన ఆయన ఆచరణ సర్వమానవ కోటికి ఆదర్శమన్నారు.కందుకూరి,రఘుపతి వెంకటరత్నం నాయుడు,గోపాలకృష్ణగోఖలే,బాలగంగాధర్ తిలక్ ,బిపిన్ చంద్రపాల్ ,గురజాడ అప్పారావు వంటి సంఘసంస్కరణ,సాంస్కృతిక పునర్జీవ వికాసానికి దోహదపడిన వారెందరినో స్ఫూర్తి గా తీసుకొని సమాజాభివృద్ధికి పాటుపడ్డ కొమర్రాజును ఆదర్శంగా తీసుకొని ఎందరో శిష్యులు ఆయనఆశయాలను వారసత్వ సంపదకు జాతికి అందించారని అటువంటి శిష్యులను పొందిన కొమర్రాజు జీవితం మనందరికీ మార్గదర్శనమన్నారు.
ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి ),డా యల్ గిరీష్ కుమార్, గోవిందు,స్వామి తదితర పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తరవిద్యార్థులు,బోధనేతర సిబ్బంది ,వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు డా మారడాన సుబ్బారావు ,డా అడపా రామకృష్ణ ,మేళం మస్తాన్ రెడ్డి ,ఆచార్య అనురాధా పాల్గొన్నారు .

# మరో వివాదంలో అంజూ యాదవ్

**తిరుపతి, జూలై 13 :**



వివాదాస్పద పోలీసు అధికారిణి అంజూయాదవ్ ప్రవర్తన మరోసారి కలకలం రేపింది. సిఎం జగన్ దిష్టి బొమ్మను దగ్దం చేస్తావా అంటూ జనసేన నాయకుడి చెంప చెళు ్ల మనిపించింది తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జనసేన కార్యకర్తల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. జనసేన అధినేత పవన్పై సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా పట్టణంలోని పెళ్లిమండం వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు జనసేన నేతలు యత్నించారు.అయితే దిష్టిబొమ్మ దహనానికి అంగీకరించబోమని మహిళా సీఐ అంజు యాదవ్ వారికి తెలిపారు. ఆ తర్వాత దిష్టిబొమ్మ దహనానికి యత్నించడంతో పలువురు నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. జనసేన నేతలు పోలీసులను ఏమార్చి కూడలి వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో జనసేన నేతలపై సీఐ చేయిచేసుకున్నారు. ఓ నేత రెండు చెంపలపైనా ఆమె కొట్టారు. ఆమె తీరుపై జనసేన కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. నడిరోడ్డుపై తమ నేతపై చేయి చేసుకున్న సిఐని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు.హోటల్ సమయానికి మూయలేదంటూ శ్రీకాళహస్తి సీఐ అంజూయాదవ్ ఓ మహిళపై దాడి చేసిన ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ ఘటనలో తక్షణం సీఐ అంజూయాదవ్పై కేసు పెట్టి .. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డీజీపీని ఆదేశిస్తూ లేఖ పంపింది. మహిళపై అంజూయాదవ్ దాడి చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై తెలుగుదేశం పార్టీ నేత వంగలపూడి అనిత ట్విట్టర్లో ఎన్సీడబ్ల్యూ చైర్పర్సన్ రేఖా శర్మకు ఫిర్యాదు చేశారు. వీడియోలు, బాధితురాలి వాంగ్మూలాన్ని చూసిన రేఖా శర్మ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. బాధిత మహిళ శ్రీకాళహస్తిలో ఓ హోటల్ నిర్వహిస్తున్నారు. మహిళ దగ్గరకు వెళ్లిన సీఐ అంజూ యాదవ్ ఆమె భర్త ఆచూకీ అడిగారు. అయితే మహిళ తెలియదని చెప్పడంతో ఆమెపై సీఐ అంజూ యాదవ్ రెచ్చిపోయారు. నడిరోడ్డుపై మహిళపై అమానుషంగా దాడి చేశారు. ఆమె చీర ఊడిపోతున్న సీఐ స్పందించలేదు. మహిళను బలవంతంగా జీప్ ఎక్కించి రాత్రి సమయంలో పోలీసు స్టేషన్కు తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. సీఐ గతంలో వ్యవహరించిన విధానం కూడా వివాదాస్పదంగా ఉంది. తోటి పోలీసుల్ని కూడా ఆమె అసభ్యంగా తిడుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి.

# రైతు ప్రాణం తీసిన టమాటా ధరలు

**మదనపల్లె**

పెరిగిన టమాటాధరలు ఒక రైతు ప్రాణాలు బలి తీసుకున్నాయి. మదనపల్లి - బోడిమల్లదిన్న గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి టమాటా పంట పండించి మార్కెట్లో అమ్ముతూ ఉంటాడు. టమాటా రేటు భారీగా పెరగడంతో గత 20 రోజుల్లోనే 30 లక్షల రూపాయల రాబడి వచ్చింది. డబ్బు కోసం ఆయనని హత్య చేయాలని కొందరు వ్యక్తుల కన్ను ఆయన మీద పడింది. బైక్ పై వస్తుండగా అడ్డగించిన దుండ గులు, నోట్లో గుడ్డలు కుక్కి కాళ్ళు చేతులు కట్టేసి హత్య చేసారు. కుటుంబసభ్యులు, పోలీసులు టయాటా వ్యాపారులను అనుమానిస్తున్నారు. రూ30 లక్షలు రావాల్సిన అమౌంట్ బిల్లులు మృత దేహం వద్ద దొరికాయి.

## వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

**భద్రాద్రి కొత్తగూడెం**

వర్షం కారణంగా సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో సుమారుగా 32,000 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. కొత్తగూడెం జికె ఓసిలో 1000 టన్నుల బొగ్గు ఉత్పత్తి కి అంతరాయం, సత్తుపల్లి జెవిఆర్ లో 23 వేల టన్నులు, ఇల్లందు, కోయగూడెం ఓసిలో 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి అంతరాయం కలిగింది. అయితే, మణుగూరు ఓసిలో పనులు యధావిధిగా కొనసాగుతున్నాయి.

## కాళ్లకల్ లో కూల్చివేతలు..ఉద్రిక్తత



**మెదక్**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ లో ఉద్రిక్తత నెలకొంది. హెచ్ఎండీయే అనుమతులు లేని భవనాలను అధికారులు కూల్చివేసారు. అధికారులు భవన యజమానులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. దాంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల పహారాలో కూల్చివేతలు కొనసాగాయి.

## విద్యార్ధి మిస్సింగ్

**రంగారెడ్డి**

రాజేంద్రనగర్ బండ్లగూడ లో 12 సంవత్సరాల విద్యార్ధి మిస్సింగ్ కలకలం రేపింది. బుధవారం రాత్రి చిట్టి డబ్బులు ఇవ్వడానికి బయటకు వెళ్లిన సాయి చరణ్, ఎంతకీ ఇంటికి తిరిగి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. ఎక్కడా లభించకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులను తల్లి ఆశ్రయించింది. పోలీసులు రాత్రంతా తీవ్రంగా గాలించారు. సిసి టీవీ ఫుటేజ్ ను పరిశీలించారు.

## ఘాట్ రోడ్డులో చిరుత సంచారం

**తిరుమల**

తిరుమల ఘాట్ రోడ్డులో చిరుత సంచారం మరోసారి కలకలం రేపింది. చిరుత 56వ మలుపు వద్ద రోడ్డు దాటుతూ వాహనదారులకు కనిపించింది. దాంతో వారు టిటిడి విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించారు. తిరుమల జీఎన్సీ టోల్ గేట్ నుండి గుంపు గుంపులుగా వాహనదారులను అనుమతిస్తున్నారు. చిరుత సంచరించిన ప్రదేశానికి టిటిడి అటవీ శాఖా అధికారులు చేరుకున్నారు. చిరుతను అటవీ ప్రాంతంలోకి తరిమేందుకు డప్పు శబ్దాలు చేస్తున్నారు.

## పలమనేరులో కీచక హోంగార్డు

**చిత్తూరు**

జిల్లాలోని పలమనేరుకు చెందిన హోంగార్డు చాంద్ బాషా తన భార్య సబీహా ను నెల రోజులుగా గదిలో పెట్టి తాళం వేసిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా ఇవ్వకుండా శాడిజం ప్రదర్శించారని బాధితురాలు పేర్కొంది. బాత్రూం ట్యాంకు నీళ్లు తాగి బతికానని.. తీవ్రంగా కొట్టడంతో చేతి వేళ్లు విరిగిపోయాయని వాపోయింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.

## కరెంట్ షాక్ తగిలి లారీ డ్రైవర్ మృతి



**గుంటూరు**

కరెంట్ షాక్ తో లారీ డ్రైవర్ మృతి చెందాడు. గుంటూరు జిల్లా పట్టాభిపురం అశోక్ నగర్ 4/1 లో ఘటన చోటు చేసుకుంది. రోడ్డు పక్కన పార్కు చేసి ఉన్న లారీ తీసే క్రమంలో ట్రాన్స్ఫార్మ్ కు లారీ డోరు తగిలింది. విద్యుత్ షాక్ తగిలి డ్రైవర్ అక్కడికక్కడే క్రింద పడి మృతిచెందాడు. మృతి చెందిన డ్రైవర్ ముప్పాళ్ల మండలం లంకెల కూరపాడు కు చెందిన మిరియాల శ్రీనివాస్ గా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న పట్టాభిపురం పోలీసులు, మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ తరలించారరు.

## తుపాకీ, కత్తులతో నృత్యాలు

**కామారెడ్డి**

మద్నూర్ మండల కేంద్రంలో ఓ వివాహ విందులో న్యూసెన్సు జరిగింది. తుపాకీ, కత్తులతో యువకులు నృత్యాలు చేస్తూ హల్చల్ చేసారు. పెళ్లి లోచేసిన డ్యాన్స్ తో. ఉలిక్కి పడ్డ స్థానికులు పోలీసులకు ఉప్పందించారు. విన్యాసాలు చేసిన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సదరు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి కుడా. మద్నూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పొంచి ఉన్న నీటి ముప్పు

## ఆల్మట్టిలో అంతా మట్టే

**గుంటూరు, జులై 13 :**



తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బేసిన్ చాలా కీలకం. అయితే ఈ ఏడాది కృష్ణా నదిలో నీటి ప్రవాహం లేక గడ్డు పరిస్థితి ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాదాపు దశాబ్దం తర్వాత మళ్లీ ఇలాంటి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఈ సమయానికి 25 -30 టీఎంసీల నీరు వచ్చేది. తర్వాత కాస్త ఆలస్యం అయినా వందకు పైగా టీఎంసీలు వచ్చేవి. అలా ఆగస్టు మొదటి వారంలో దిగువకు నీటిని విడుదల చేసేవారు. జులై నెల ప్రారంభంలో ఎంత తక్కువ అయినా 30 టీఎంసీల ప్రవాహం వచ్చేది. కానీ ఈ సంవత్సరం మాత్రం పరిస్థితి దారుణంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే దశాబ్దం నాటి సంక్షోభం పునరావృతం అయ్యే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం మొదలై 40 రోజులు కావొస్తుంది. అయినా కృష్ణా నదిలోకి చుక్క నీరు కూడా రాలేదు. ఆలమట్టిలోకి ఇప్పటి వకు వచ్చిన నీరు జీరో టీఎంసీ.. అంటే నీటి ప్రవాహం శూన్యం. మొత్తానికి నీరు రాకపోవడం ఆలమట్టి నిర్మించిన తర్వాత ఇదే మొదటిసారి. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి.. ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టులు.. కృష్ణానదిపై ఆధారపడి ఉన్నాయి. వీటికి శ్రీశైలం, జురాల, నాగార్జున సాగర్ మీదుగా ప్రవాహం వస్తుంది. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు కేటాయించగా.. ఇందులో 450 టీఎంసీలు ఎగువ నుంచి రాష్ట్ర ప్రాజెక్టులకు రావాలి. ప్రత్యేకించి ఆలమట్టి నుంచి ఎక్కువగా, తుంగభద్ర నుంచి కొంత రావాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టుల్లోకి అసలు ప్రవాహం లేకపోవడం, నీటి జాడ కానరాకపోవడంతో పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయలేకపోతున్నామని నీటి పారుదల శాఖ వర్గాలు అంటున్నాయి. 2002-03, 2003-04, 2015-16 సంవత్సరాల్లో కృష్ణా బేసిన్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంది. కానీ ఈ సంవత్సరం అప్పటికంటే దయనీయంగా ఉంది పరిస్థితి. కృష్ణా నది కర్ణాటక దాటిన తర్వాత మొదట తెలంగాణలోని జూరాల ప్రాజెక్టు ఉన్నా.. దీని సామర్థ్యం తక్కువ కాబట్టి దీనికి దిగువన ఉన్న ఉమ్మడి ప్రాజెక్టు శ్రీశైలం రెండు రాష్ట్రాలకు అత్యంత కీలకమైంది. శ్రీశైలం సామర్థ్యం 215 టీఎంసీలు. ఈ ప్రాజెక్టు జలవిద్యుత్తుకు, సాగునీటి అవసరాలకు కీలకం. ఈ ప్రాజెక్టు నుంచి విడుదలైన నీరు దిగువన ఉన్న నాగార్జునసాగర్ కు చేరుతాయి. అలా నాగార్జున సాగర్ కు చేరాలంటే.. శ్రీశైలం జలాశయానికి కనీసం 100 టీఎంసీలు అయినా రావాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు శ్రీశైలం జలాశయానికి వచ్చిన ప్రవాహం కేవలం 1.3 టీఎంసీలు మాత్రమే. గతంలోనూ శ్రీశైలం ప్రాజెక్టు ఇలాంటి దయనీయ పరిస్థితి ఎదుర్కొంది. కానీ అప్పుడు ఆలమట్టి జలాశయానికి కొంతలో కొంత ప్రవాహం వచ్చింది. కానీ ఈ ఏడాది మాత్రం ఆలమట్టికి చుక్కనీరు రాలేదు. ఈ ఏడాది పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుంది అనేది ఆలమట్టిలో ప్రవాహం మొదలైతే గానీ అంచనా వేయలేమని అధికారులు అంటున్నారు.

# అన్న, తమ్ముడు చెరో పార్టీ నుంచి పోటీ

**ఒంగోలు, జులై 13 :**





ప్రకాశంజిల్లా గిద్దలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు వైసీపీ నేత, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు ఆమంచి స్వాములు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న వార్త రాజకీయాల్లో ఆశక్తిగా మారింది. చీరాల నియోజకవర్గంలో తన తమ్ముడు ఆమంచి కృష్ణమోహన్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడానికి తెరవెనుక రాజకీయాలు చేసిన వ్యక్తిగా ఆమంచి స్వాములుకు పేరుంది. దీంతో తమ్ముడు ఆమంచి కృష్ణమోహన్ పర్చూరు వైసీపీ ఇన్చార్జిగా ఉండగా అన్న ఆమంచి స్వాములు జనసేనలో చేరడం ఇటు చీరాల, అటు గిద్దలూరులో హాట్ టాపిక్గా మారింది. ఈనెల 15వ తేదిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు స్వాములు. చీరాల నియోజకవర్గానికి చెందిన కాపు సంఘాల నాయకుడిగా ఉన్న ఆమంచి స్వాములు పెద్దసంఖ్యలో అన అభిమానులతో కలిసి వెళ్ళి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకునేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గం అయితే సేఫ్గా ఉంటుందని ఆమంచి స్వాములు భావిస్తున్నారు. ప్రస్తుతం గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అన్నా రాంబాబు గతంలో 2009 ఎన్నికల్లో ఇక్కడి నుంచే ప్రజారాజ్యం టికెట్పై పోటీ చేసి గెలుపొందారు. ఆ సమయంలో కాపు సామాజిక వర్గం నేతలు అన్నా రాంబాబుకు అండగా నిలబడ్డారు. ఇప్పుడు తాను జనసేన నుంచి పోటీ చేస్తే గెలుపు నల్లేరుపై నడకలా ఉంటుందని అనుకుంటు న్నారు .మరోవైపు కంభం పట్టణంలో బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలోని రెండు రోజుల క్రితం నిర్వహించిన సమావేశానికి ఆమంచి స్వాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు చేశారు. ఈనెల 15వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరుతున్నానని స్వాములు తెలిపారు. అలానే తాను గిద్దలూరు నుంచి పోటీ చేయబోతున్నానని అందుకు పవన్ కళ్యాణ్ ఒప్పుకున్నారని తెలిపారు. బలిజ సామాజిక వర్గం తో పాటు అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లి గిద్దలూరులో విజయం సాధిస్తానని తెలిపారు. అవసరమైతే గిద్దలూరులో స్థిర నివాసం ఏర్పరచుకుంటానని ఇక్కడే ఉండి గిద్దలూరు అభివృకి సహకరిస్తానని చెబుతున్నారు. ఇంకా పార్టీలో చేరకుండానే ప్రజలందరూ తనను ఆదరించి గెలిపించాలని ఆమంచి స్వాములు కొరుతుండటం పార్టీ వర్గాల్లో చర్చనీయాశమైంది.

# ఆగస్టు నుంచి యంత్రాంగమంతా ఇక్కడే

**హైదరాబాద్, జులై 13:**

:తెలంగాణ బీజేపీ వ్యూహాత్మకంగా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకుంది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు, పార్టీలో కొత్తగా కొంత మందికి పదవులు ఇచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో యాక్టివ్ అయ్యేందుకు కార్యాచరణ రెడీ చేసుకుంది. ల బీఆర్ఎస్ ఢీ అంటే ఢీ అనేలా ఉన్న బీజేపీకి మునుపటి పరిస్థితులు తీసుకురావడానికి రెడీ అయ్యారు. ఇందు కోసం అగ్రనాయకత్వం కూడా రంగంలోకి దిగిందని చెబుతున్నారు. కేసీఆర్ను ఎట్టి పరిస్థితుల్లో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రానివ్వకూడదని రాష్ట్ర, కేంద్ర బీజేపీ నాయకత్వం చేయాల్సిన ప్రయత్నాలు చేస్తోంది. బీఆర్ఎస్-బీజేపీ మధ్య ఎలాంటి సత్సంబంధాలు లేని నిరూపించాలని అనుకుంటున్నారు. జనాల్లోకి మరింత దూసుకెళ్లి.. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు వైఫల్యాలను ఎండగట్టాలని గట్టిగానే డిసైడ్ అయ్యారు. జూన్-15న ఖమ్మంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మించి భారీ బహిరంగ సభ నిర్వహించాలని భావించింది అధిష్టానం. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల సభ జరగలేదు. జూలై-29న అదే ఖమ్మం గడ్డపై సభ నిర్వహించాలని ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారు. ఆగస్ట్-15 తర్వాత తెలంగాణలో బీజేపీ పాలిత రాష్ట్రాల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పర్యటించనున్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో 119 మంది ఎమ్మెల్యేలు పర్యటించబోతున్నట్లు రాష్ట్ర బీజేపీ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే.. ఈ పర్యటన చాలా వ్యూహాత్మకంగా ఉంటుందని స్పష్టమవుతోంది. ఎందుకంటే.. బీఆర్ఎస్కు చెందిన ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలను ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరించాలని బీజేపీ నిర్ణయించింది. ఆ డేటాతో నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేలు పర్యటించినప్పుడు ఆయా బీఆర్ఎస్ నేత చిట్టా తీయబోతున్నారు కమలనాథులు. ఇలా వారి ఆస్తులు, అవినీతిని ప్రజల ముందు ఉంచితే ఎవర్ని నమ్మాలనేదానిపై ఓ నిర్ణయానికొస్తారని బీజేపీ నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. అటు అమిత్ షా పర్యటన, ఇటు వరుసగా 119 మంది ఎమ్మెల్యేల పర్యటనతో పక్కా వ్యూహంతోనే అగ్రనాయకత్వం రాష్ట్రంలోకి అడుగుపెడుతోంది. బీజేపీ వచ్చే ముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు వస్తాయన్న ఓ ప్రచారం ఉంది. ఇక్కడా అది జరుగుతుదని ఎవరూ ఊహించని విధంగా పరిణామాలు ఉంటాయని చెబుతున్నారు. అవి ప్రారంభమైన తర్వాత చేరికలు కూడా పెరుగుతాయని అంటున్నారు. పార్టీలో వలసులు ఉంటాయని జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు అసంతృప్త నేతలను బుజ్జగించేందుకు ఎమ్మెల్యే, ఎన్నికల కమిటి చైర్మన్ ఈటల రాజేందర్ ప్రయత్నిస్తున్నారు.

## తాలిపేరు ప్రాజెక్టుకు జల కళ

**భద్రాద్రి కొత్తగూడెం**

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో సరిహద్దు ప్రాంతాల్లోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతుంది దీంతో ప్రాజెక్టుల సామర్థ్యానికి చేరుకోవడంతో అధికారులు ప్రాజెక్టుల గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మధ్యతరహా నీటి ప్రాజెక్టు అయిన తాలిపేరు ప్రాజెక్టుకు నిన్నటి నుండి వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తి 2196 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదులుతున్నారు. ఎగువన ఉన్న చత్తీస్-ఘడ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది దీంతో ఇన్ ఫ్లో 1244 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 2196 క్యూసెక్కులు కొనసాగుతోంది. ప్రాజెక్టు సామర్థ్యం 730 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 71.95 మీటర్లకు చేరుకోవడంతో వరద నీటిని దిగువకు వదులుతున్నారు ఈ ఏడాది మొదటిసారి ఈ ప్రాజెక్టు నుండి వరద నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు.

## సాఫ్ట్ వేర్ కంపెనీలో దారుణం

### ఎండీ, సీఈవోను హతమార్చిన మాజీ ఉద్యోగి

**బెంగళూరు**

బెంగళూరులో ఓ టెకీ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఏకంగా ఓ సాఫ్ట్ వేర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీఈవోను హత్య చేశాడు. ఇతను అదే కంపెనీలో గతంలో పని చేశాడు. ఈ మాజీ ఉద్యోగి వారి కార్యాలయంలోకి చొరబడి కత్తితో దాడి చేసి హత్య చేసినట్లుగా పోలీసు లు తెలిపారు.ఏరోనిక్స్ ఇంటర్నెట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఫణీంద్ర సుబ్రమణ్య, సీఈవో విను కుమార్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. కానీ, ఇద్దరూ మధ్యలోనే మృతి చెందారు. దాడి చేసిన వ్యక్తి ఫెలిక్స్ అని గుర్తించారు. అతను పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.దీనిపై విచారణ చేపట్టారు.

## కాలభైరవుడికి విశేష అభిషేకాలు

**శ్రీకాళహస్తి**

దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయం లో కాలభైరవుడికి విశేషంగా అభిషేకాలు నిర్వహించి పాలు పెరుగు తేనె సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి స్వామివారిని చక్కగా నిమ్మకాయ మాలతో అలంకరించారు అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి రోజా

**తిరుమల**

తిరుమల శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ టూరిజం మంత్రి ఆర్కే రోజా దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం నైవేద్య విరామ సమయంలో మంత్రి రోజా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వీరికి రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.మంత్రి రోజాతో పాటు యాంకర్ శ్రీముఖి కూడా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## బంధువుల ఘర్షణ..ఒకరి మృతి

**నూజివీడు**

ఏలూరు జిల్లా నూజివీడు మండలం మిర్జాపురం గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగింది. బత్తిన శ్రీను అతని కుటుంబ సభ్యులు కలిసి బత్తిన.బాబురావు కుటుంబం పై దాడి చేసి కొట్టినట్లు సమాచారం.

గతంలో కొట్టుకోవడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాబురావుకు కేసు నమోదు చేయకుండా పెద్దల్లో మాట్లాడుకోవాలని రూరల్ పోలీసులు సూచించారు. వారం రోజులుగా గతంలో కొట్టిన దెబ్బలకు చాతి నెప్పి రావడంతో రెండు రోజుల క్రితం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బత్తినబాబురావు (57)మృతి చెందాడు. బాబురావు మృతి చెందడంతో గత రాత్రి అతని కుమారుడు రూరల్ పోలీస్ స్టేషన్లో మరలా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## భర్త ఇంటికి రావడం లేదని క్షుద్రపూజలు చేసిన భార్య

**హైదరాబాద్**

భర్త ఇంటికి రావడం లేదనే కోపంతో భార్య క్షుద్రపూజలకు పాల్పడిన ఘటన హైదరాబాద్ లో జరిగింది. కంచన్ బాగ్ ప్రాంతంలోని హాఫీజ్ నగర్కు చెందిన హాజీరా భర్త ఆమెతో మనస్పర్థల కారణంగా ఇంటికి రావడం లేదు. దీంతో హాజీరా ఆగ్రహంతో ఓ బాబాతో కలిసి భర్తపై క్షుద్ర పూజలు చేసింది. క్షుద్రపూజలు చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు భార్య హాజీరా, బాబాను అరెస్ట్ చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉత్కంఠ

సూర్యాపేట

ఒక న్యూస్ ఛానల్ డిబేట్ ప్రోగ్రాంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయోధ్య రెడ్డి విసిరిన సవాళ్ళుకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రతిసవాళ్ళు విసిరిన సంగతి తెలిసిందే. గురువారం నాడు పది గంటలకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ రాజీనామా పత్రం తో వస్తాను... భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ రాజీనామా లేఖతో రావాలని ఎమ్మెల్యే బొల్లం సూచించారు. రాజీనామా లేఖతో సబ్ స్టేషన్కువద్దకు చేరుకున్నారు.

# పార్టీ నేతలకు కన్సెల్టెన్సీ క్లాసులు

**విజయవాడ, జులై 13, (న్యూస్ పల్స్)**

ఏపీ రాజకీయాల్లో పొలిటికల్ కన్సల్టెంట్ల చాలా కాలం క్రితమే మొదలైంది. అన్ని ప్రధాన పార్టీలు కన్సల్టెంట్లుగా పిలుచుకునే వ్యూహకర్తల్ని నియమించు కున్నాయి. పార్టీలు ఏవైనా అన్ని విషయాల్లో పెత్తనం కన్సల్టెంట్ల చేతిలోకి వెళ్లడం అయా పార్టీలోని నాయకుల్ని మాత్రం చికాకు పెడుతోంది. కన్సల్టెంట్లు ఎవరంటే.. "మీ చేతి గడియారంలో సమయాన్ని చూసి మీకు చెప్పవాళ్లనే కన్సల్టెంట్లు" అంటారని ఓ చలోక్తి ఉంది. ఏపీలో రాజకీయ పార్టీలకు సేవలందించే వాటికి ఇది అతికినట్టు సరిపోవచ్చు. ఒకప్పుడు వ్యాపారాలకు పరిమితమైన కన్సల్టెన్సీ సేవలు రాజకీయాల్లోకి కూడా వేగంగా వచ్చేశాయి. ఏపీలో 2019 ఎన్నికలకు ముందు రాజకీయాల్లో ఈ తరహా కన్సల్టెంట్ల సేవలు మొదలయ్యాయి. ఇప్పుడు ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీలు రెండు తమ పార్టీలను గెలుపు బాట పట్టించడానికి కన్సల్టెంట్లను నియమించుకున్నాయి. ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ మళ్లీ గెలుపు కోసం ఐపాక్ సేవలు వినియోగించుకుంటోంది. 2019 ఎన్నికల విజయం ఐపాక్ పాత్ర గణనీయంగా ఉందని వైసీపీ అధ్యక్షుడు జగన్ బలంగా నమ్మడంతో రెండోసారి కూడా ఆ సంస్థకు బాధ్యతలు అప్పగించారు. ఇక తెలుగు దేశం పార్టీకి ఒకప్పటి ఐపాక్ బృందంలోని రాబిన్ శర్మ నేతృత్వంలోని షో టైమ్ కన్సల్టెన్సీ సేవలు అందిస్తోంది. ఒకప్పటి ప్రశాంత్ కిషోర్ బృందంలోని సభ్యుడైనా రాబిన్ శర్మ బృందం దాదాపు రెండేళ్లుగా టీడీపీకి సేవలు అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలన్ని ఇప్పుడు పొలిటికల్ కన్సల్టెంట్ల చెప్పు చేతల్లో నడుస్తున్నాయి. ప్రధాన పార్టీలు రెండు తమ రాజకీయ వ్యూహ రచన బాధ్యతలు కన్సల్టెంట్లకు అప్పగించి ఎత్తుగడలు రచించే పని అప్పగించేయడంతో ఏపీలో ఎన్నికల హడావుడి కొద్ది నెలల క్రితమే మొదలైపోయింది. సాంప్రదాయక రాజకీయాలకు కాలం చెల్లి, కన్సల్టెంట్ల హవా నడుస్తుండటంతో ఏపీలో రాజకీయాలు ఎన్నికలకు ముందే వేడెక్కుతున్నాయి. పోటాపోటీగా వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ కన్సల్టెంట్ల వల్ల పార్టీలకు ఒరిగే ప్రయోజనం ఎంతో తెలియదు కానీ ఒక్కో పార్టీ డబ్బును లెక్క చేయకుండా వెదజల్లుతోంది ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీ రాజకీయాలు పొలిటికల్ కన్సల్టెంట్ల కను సన్నల్లోనే నడుస్తున్నాయి. సాంప్రదాయక మాధ్యమాలలో వార్తల్ని కూడా ఈ కన్సల్టెన్సీలు ప్రభావితం చేస్తున్నాయనే ప్రచారం కూడా బలంగా ఉంది. ఐదేళ్ల క్రితం టీడీపీ హయంలో ఏపీలో కన్సల్టెన్సీల సేవలు మొదలయ్యాయి. నిజానికి ఈ సంస్థలు చేసే పని తక్కువ, చెప్పుకునేది ఎక్కువ అనేట్టు వాటి తీరు ఉండేది. అధికారం పీఠం మీద నుంచి టీడీపీ తప్పుకోగానే మరో కన్సల్టెన్సీ సంస్థ తెరపైకి వచ్చింది. చంద్రబాబు హయంలో ప్రభుత్వానికి ప్రచారం కల్పించడానికి అంతర్జాతీయ బ్రాండ్‌తో ఓ కన్సల్టెన్సీకి నెలకు మూడున్నర కోట్లు చెల్లించి నియమించుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు తమకు తాము చేసుకున్న ప్రచారాన్ని కూడా ఈ సంస్థ తన ఖాతా?లో వేసుకునేదనే ఆరోపణలు ఉన్నాయి. రోజువారీ నివేదికల్లో తమ ప్రమేయం లేని అంశాలను కూడా తామే ప్రభావితం చేసినట్లు చెప్పుకుని అప్పటి ముఖ్యమంత్రి మెప్పు పొందేవి. ఏడాదికి దాదాపు రూ. 30కోట్ల రుపాయలు ఈ కన్సల్టెన్సీకి ప్రభుత్వం చెల్లించేది. అదే సమయంలో ఎన్నికల ఏడాది ప్రభుత్వ బడ్జెట్ మొత్తం ఆ సంస్థ కనుసన్నల్లోనే కేటాయింపులు చేసింది. ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో సాగుతోంది. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం ఒకటికి రెండు కన్సల్టెన్సీలను నియమించుకుంది. జాతీయ స్థాయిలో ప్రచారం కోసం రెండు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. వీటిలో ఒకటి పిఆర్ సంస్థ కాగా మరొకటి జాతీయ స్థాయి మీడియా సంస్థగా సమాచారం. వీటి సేవల కోసం ప్రభుత్వం నుంచి ఎంత చెల్లిస్తున్నారనే అధికారిక లెక్కలు లేవు. ప్రచార కార్యక్రమాలతో పాటు సర్వేలు నిర్వహించే బాధ్యతలు కూడా వాటికి అప్పగించారు. మరోవైపు పార్టీ తరపున ఐపాక్ సేవలు వాడుకుంటోంది. అటు తెలుగుదేశం పార్టీకి మరో రకమైన సమస్యలు ఉన్నాయి. టీడీపీలో ఉన్న సొంత ప్రచార విభాగాన్ని మొదట్నుంచి పటిష్టంగా నిర్వహిస్తుంటారు. పబ్లిసిటీ, పిఆర్ బాధ్యతల కోసం ప్రత్యేకంగా ఓ టీమ్ పనిచేస్తుంటుంది. ప్రచారం , పబ్లిక్ రిలేషన్స్ వ్యవహారాల్లో టీడీపీ చాలా కాలం క్రితమే ఆరితేరింది. మీడియా విభాగాల్లో పనిచేసిన సీనియర్ల పర్యవేక్షణలో అక్కడ వ్యవహారాలు సాగుతుంటాయి. పొలిటికల్ కన్సల్టెన్సీ సేవల్ని వినియోగించుకోవడం మొదలయ్యాక అక్కడ కొత్త సమస్యలు మొదలయ్యాయి. టీడీపీ ప్రచార విభాగం, పబ్లిసిటీ విభాగాలు చేపట్టే కార్యక్రమాలను కూడా కన్సల్టెంట్లు తమ ఖాతాలో వేసుకోవడం మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. దీనిపై పార్టీ వర్గాల్లో అసంతృప్తి ఉంది. కష్టం ఒకరిదైతే దానిని మరొకరు క్లెయిమ్ చేసుకోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోందిఈ రకమైన పరిస్థితి వైసీపీలో కూడా ఉంది. వైసీపీ తరపున పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించే మీడియా విభాగం, ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచార శాఖ, సోషల్ మీడియా ప్రచారానికి డిజిటల్ కార్పొరేషన్ వంటివి పనిచేస్తున్నాయి. ఈ క్రమంలో ఎవరి ప్రమేయం లేకుండా జరిగే ప్రచారాన్ని కూడా కన్సల్టెంట్లు తమ ఖాతాల్లో వేసుకుని క్రెడిట్ కొట్టేస్తుండటం పార్టీల పెద్దలు గమనించడం లేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పత్రికల్లో టీవీల్లో వచ్చే రోజు వారీ కథనాలు, అయా పార్టీలకు అనుకూలంగా వచ్చే వార్తలు కూడా తమ చాతుర్యం వల్లేనని చెప్పుకోవడం వీటికి అలవాటై పోయిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిణామాలపై కోట్లు ఖర్చు చేస్తోన్న అయా పార్టీల పెద్దలుమేల్కొంటారో లేదో కాలమే నిర్ణయించాలి.

# ముందస్తు ముచ్చటేమి లేదు

**విజయవాడ, జులై 13 :**

ఏపీలో ముందస్తు ఎన్నికల గురించి సీఎం జగన్మోహన్ రెడ్డి మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలోని మొదటి బ్లాకులో ఏపీ కేబినెట్ ముగిసిన తర్వాత మంత్రులతో సీఎం జగన్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్నికలకు అంతా సిద్ధం కావాలంటూ మంత్రులకు సీఎం జగన్ చెప్పారు. ముందస్తు ఎన్నికల ప్రచారం జరుగుతుందని కొంత మంది మంత్రులు సీఎం జగన్ వద్ద ప్రస్తావించారు. దీనికి సీఎం బదులిస్తూ.. ముందస్తు ప్రచారాలను పట్టించుకోవద్దని అన్నారు. ఎన్నికలకు సిద్దం అవ్వాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమం బాగా జరిగిందని సీఎం కొనియాడారు. ఇంకా బాగా కొనసాగించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అక్కడికక్కడే సచివాలయాలు ద్వారా అందిస్తున్నారని.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారని సీఎం జగన్ అన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మరింత మెరుగ్గా సాగాలని నిర్దేశించారు. అన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని మార్గనిర్దేశనం చేశారు. ఎన్నికల సమయం కాబట్టి నిత్యం ప్రజల్లోనే అందరూ ఉండాలని మంత్రులకు సీఎం జగన్ సూచించారు. ఏపీ సచివాలయంలోని ఫస్ట్ బ్లాక్ లో ఏపీ కేబినెట్ భేటీ జరిగింది. దాదాపు మూడున్నర గంటలు సమావేశం నడిచింది. మొత్తం 55 అంశాలపై ఈ భేటీ సాగినట్లు సమాచారం. అలాగే.. ఎస్ఐపీబీ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇంకా రాష్ట్రంలో పలు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు, భూ కేటాయింపులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. అలాగే, అసైన్డ్ ల్యాండ్ విషయంలో, నిరుపేదలకు ఇచ్చిన ల్యాండ్ విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# టీఎస్ పీఎస్సీ కేసులో రాజకీయ నేతలు

**హైదరాబాద్, జులై 13:**

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులోమరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. కరీంనగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ భర్త అయిన మద్దెల శ్రీనివాస్, అతని కూతురు మద్దెల సాహితీని జులై 12న సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. డీఈ పోల రమేశ్ డీల్ కుదుర్చుకుని సాహితి పరీక్షలు రాసినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఈ విషయాన్ని తెలుసుకున్న అధికారులు రంగంలోకి దిగి వెంటనే వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు, పేపర్ లీకేజీ కేసులో ం-50 ముద్దాయిగా ఉన్న రమేష్ నుంచి ఏఈఈ ఎగ్జామ్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఆరుగురిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి నుంచి రమేష్ అకౌంట్‌కి జరిగిన అన్‌లైన్ లావాదేవీల ఆధారంగా అధికారులు ఈ వ్యవహారాన్ని కూపీ లాగారు. ఇక బుధవారం జరిగిన మద్దెల శ్రీనివాస్, అతని కూతురు సాహితీ అరెస్ట్‌తో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 80 కి చేరింది. అలాగే ఈ వ్యవహారంలోమరిన్ని అరెస్టులుండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ వెర్సస్ కాంగ్రెస్.. ధర్నాలు, దీక్షలు

**ఖమ్మం, జులై 13:**

హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్.. ఇలా ప్రతి జిల్లాలోనూ పెద్దఎత్తున ఆందోళనలు చేశారు బీఆర్ఎస్ కార్యకర్తలు. కాంగ్రెస్‌కి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్ దిష్టిబొమ్మలు దగ్ధంచేసి నిరసన తెలిపారు. హైదరాబాద్ విద్యుత్‌సౌధ ముందు ధర్నాచేసిన ఎమ్మెల్సీ కవిత? కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. రైతాంగం సంతోషంగా ఉండటం? రేవంత్‌కి ఇష్టంలేదన్నారు. అందుకే, తన మనసులో ఉన్న కుట్రను బయటపెట్టారన్నారు కవిత. ఇక, రేవంత్ పేరు చెబితేనే ఒంటికాలిపై లేచే మంత్రి మల్లారెడ్డి, తనదైన స్టైల్లో నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌కి పవర్ ఇస్తే రైతులకు పవర్ కట్ అవుతుందంటూ సెటైర్లు వేశారు. అసలు, ఉచిత విద్యుత్ పథకానికే బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ అన్నారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఫ్రీ పవర్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్దాం, 24గంటల త్రీ ఫేజ్ కరెంట్ ఇస్తున్నట్టు నిరూపించగలవా అంటూ కేటీఆర్‌కి సవాల్ విసిరారు ఎంపీ కోమటిరెడ్డి. బీఆర్ఎస్‌కి కౌంటర్‌గా ఆందోళనలు చేస్తూనే, రాహుల్‌గాంధీకి మద్దతుగా సత్యాగ్రహ దీక్షలు కూడా చేసింది కాంగ్రెస్. ఓవరాల్‌గా పోటాపోటీ ధర్నాలతో తెలంగాణలో పొలిటికల్ టెంపరేచర్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరి కొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టాయి. ఎన్నికలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాయి.. ఈ హీట్ అండ్ హాట్ పొలిటికల్ వెదర్ ఇవాళ్టితో ముగుస్తుందా? లేక, ఎన్నికల వరకు ఇంకా కొనసాగుతూనే ఉంటుందా?.. అసలు, తెలంగాణ రాజకీయం మున్ముందు ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. అనేది చూడాల్సి ఉంది..

# సిక్కోలులో మారుతున్న సామాజిక సమీకరణలు

**శ్రీకాకుళం, జులై 13 :**

ఎన్నికలు దగ్గరకు వస్తే చాలు కుల రాజకీయాలు కొదవే ఉండదు. శ్రీకాకుళం జిల్లాలో బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాల కేంద్రంగా జరుగుతున్న రాజకీయం ఔరా అనిపిస్తోంది. శతజయంతి ఉత్సవాలు పేరుతో కాళింగ సామాజిక నేతలు ఆ ఓటర్లను తమకు దగ్గర చేసుకునేలా ఎక్కడికక్కడే విగ్రహాలు ఏర్పాటు చేశారు. బహిరంగ సభలు నిర్వహించారు. కాళింగ సామాజిక వర్గం బలం, బలగం, రాజకీయ జయాపజయాలకు సారథులుగా ఉన్నామని అధికార, ప్రతిపక్ష పార్టీల చూపించే ప్రయత్నం చేశారు. అయితే ఈ మొత్తం వ్యవహారంలో రూ. రెండు కోట్ల గోల్ మాల్ జరిగిందనే ప్రచారం ఊపందుకుంటోంది. శ్రీకాకుళం జిల్లాలో ఓటర్ల సంఖ్యలో 11శాతం కాళింగ సామాజిక ఓటర్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పోలినాటి వెలమలు 9.86 శాతం ఉండగా, కాపులు 12.92 శాతం ఉన్నారు. ఈ మూడు సామాజిక వర్గాల్లో కాళింగ సామాజిక వర్గం కాంగ్రెస్ జమానాలో అన్ని విధా లుగా పెద్దపీట వేసేవారు. అప్పుడు అనేక కీలక పదవులు కూడా వారిని వరించాయి. ఇక తెలుగుదేశం పార్టీ వస్తూనే కాంగ్రెస్ చేరదీసిన వర్గాలకు అపోజిట్ వర్గాలను తన వైపు నకు లాక్కుంది. ఆ విధంగా కాళింగులతో పోటీలో వెనుక బడిన వెలమలు టీడీపీకి బాగా దగ్గర అయ్యారు. కింజరాపు కుటుంబానికిబాగా ఎదిగే అవకాశం వచ్చింది. ఇక టీడీపీ వచ్చిన తర్వాత జిల్లాలో సామాజిక సమీకరణలలో కూడా పెద్దఎత్తున మార్పు చోటు చేసుకుంది. కాంగ్రెస్ కూడా వెలమలను సమాదరించడం మొదలుపెట్టింది. అలా ధర్మాన కుటుంబం వెలుగులోకి వచ్చింది. కాళింగులు, వెలమలు మంత్రులుగా అధికార మార్పిడి జరిగిన ప్రతీ సందర్భంలో తమ హవా చూపిస్తూ వచ్చారు. టీడీపీలోకి చేరిన తమ్మినేని సీతారాం వంటి వారికి తొలుత ఎన్టీఆర్ నుంచి బాగానే ఆదరణ ఉండేది. తర్వాత చంద్రబాబు నాయుడు జమానాలో కింజరాపు కుటుంబానికి ప్రాముఖ్యత పెరిగింది. ఈ పరిస్థితులను ఎదుర్కొలేక తమ్మినేని ప్రజారాజ్యంలో చేరిపోయారు. అప్పుడు మొదలైన వెలమ నేతలపై పగ, ప్రతీకారాలు ఇప్పటికీ కొనసాగుతునే ఉంది. సిక్కోల్ రాజకీయాల్లో పలు పార్టీల్లో పదవులు అనుభవిస్తున్నప్పటికీ తమ్మినేని, కింజరావు, ధర్మాన బలగం మధ్య అగాధం ఉండనేవుంది. వీటన్నింటికీ దూరంగా రాజకీయాలు సుతిమెత్తగా నడుపుతున్న కాపు సామాజిక వర్గం మాత్రం రాజకీయ ఎమర్జన్సీ పరిస్థితుల్లో వెలమ సామాజిక నేతలతోనే ఉండేందుకు ఎక్కువగా ఇష్టపడుతూంటాయి. శ్రీకాకుళం జిల్లాలో కాళింగ, వెలమ, కాపు సామాజిక వర్గాల ఓటర్లను ప్రభావితం చేసే శక్తి వైసీపీ అధినేతకు లేకుండా పోయింది. చాలా ఘనంగా కాళింగ సామాజిక వర్గం దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాలు అధికార లాంఛనాలతో నిర్వహించినప్పటికీ కార్యక్రమాలకు వెలమ సామాజిక నేతలు అధికార పార్టీలో ఉండడంతో హాజరు వేసుకున్నారే తప్ప ప్రాధాన్యత ఇవ్వలేదు. శతజయంతి ఉత్సవాలు ఘనంగా ముగింపునకు కాళింగ సామాజిక బలగం అంతా తమ బలాబలాలను చూపించక ముందే రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు చాణక్య రాజకీయాలు ఆరంభించేశారు. శతజయంతి ఉత్సవాలు ఒక పక్క జరుగుతుంటే ఈ మరో పక్క వెలమ నాయకులందరినీ ఒకతాటిమీదకు తీసుకువచ్చి స్థానికంగా ఆనందమయి కాన్వేకేషన్ హాల్లో వెలమ సామాజిక వర్గం పెద్దలు, పిన్నలతో సమావేశానికి వెనుక నుంచి నడిపించారు. శ్రీకాకుళం జిల్లా వెలమ సంక్షేమ సంఘాన్ని మరోసారి ఆ సామాజిక ఓటర్లకు గుర్తు చేసేలా సభ నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముగించారు. ప్రభుత్వంలో ఉన్నందుకు వెలమ సామాజిక నేతగా ధర్మాన ప్రసాదరావు తన సామర్థ్యంతో శ్రీకాకుళం నియోజకవర్గంలో అంపోలు వద్ద సామాజిక సంఘం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నారు. తన వెలమ సామాజిక వర్గాన్ని కాపాడుకోవడంతోపాటు, అధికారంలో ఉన్నంతలో వారందరికీ న్యాయం చేయాలన్న తపనతో జిల్లా అడ్ హాక్ కమిటీని కూడా నియమించారు. వెలమ సామాజిక వర్గంపై కాళింగ సామాజిక వర్గం ఆధిపత్యం పొందేందుకు ప్రయత్నాలు చేసింది. వైసీపీ సర్కార్లో కాళింగ సామాజిక వర్గం ఆగడాలు, హద్దులు దాటిన వ్యవహారాలు మితిమీరిపోయాన్న ఫిర్యాదులు వెళ్లాయి. ఓటరు – జగన్ ఫార్ములాతో పకడ్బందీగా అడుగులు వేస్తున్న వైసీపీ సర్కారు సిక్కోల్ సామాజిక యుద్ధం... ఉత్తరాంధ్ర జిల్లాలనే కుదిపేసేలా కనిపిస్తోంది. కాళింగ వెలమ సామాజిక వర్గాల మధ్య జరుగుతున్న ఆధిపత్యం పోరులో ఐక్యతగా సాగుతున్న తమ్మినేని నాయకత్వం, అనైక్యంగా అడుగులు వేస్తున్న వెలమ సామాజిక వర్గంలో ధర్మాన, కింజరాపు నాయకత్వం బలహీనపడుతోందన్న సంకేతాలు వినిపిస్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# అర్చకులకు వంశపారంపర్య హక్కుపై మంత్రివర్గ నిర్ణయం

**అభినందించిన స్వరూపనందేంద్ర స్వామి**

**విశాఖపట్నం**

అర్చకులకు వంశపారంపర్య హక్కులు కల్పించేందుకు ఏపీ కేబినెట్ తీర్మానం చేయడం పట్ల విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి స్పందించారు. అర్చకుల వంశపారంపర్య హక్కులపై ఏపీ కేబినెట్ తీర్మానం ఆమోదయోగ్యంగా ఉంది. అసెంబ్లీలో చట్టబద్దంగా నిర్ణయం తీసుకునేందుకు ఏపీ కేబినెట్ తీర్మానం చాలా అవసరం. అర్చక కుటుంబాల దశాబ్దాల కల నెరవేర్చడానికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి అభినందనలు. అర్చక వృత్తికి బ్రాహ్మణులు దూరమవుతున్న సమయంలో ఇది హర్షించదగ్గ పరిణామమని అన్నారు

# రెండు లక్షల రూపాయల విలువైన నోట్ పుస్తకాల పంపిణీ

**-80 పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా**

**అందించిన శ్రీ సీతారామ సేవాసదన్**

**మంథని**

మంథని పట్టణానికి చెందిన శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో మంథని,ముత్తారం, మలహర్, రామగిరి మండలాలలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలోని 80 పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు 2 లక్షల రూపాయల విలువైన నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. మంథని మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువుచు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. శ్రీ గౌతమేశ్వర చారిటబుల్ ట్రస్ట్, మంథని వారిచే విద్యా దత్తత పథకం క్రింద ఆరుగురు పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం సైతం అందించారు. కీ.శే.రాధారపు గోవింద రావు, వారి సతీమణి జయప్రద ల స్మారకంగా మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంథని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకములను అందించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సీతారామ సేవ సదన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు అధ్యక్షత వహించగా కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కొల్లారం శ్రీనివాస్, పల్లి ప్రహ్లాద్, నల్లగొండ హరి , అష్టవదాని గంగాధర్, మహావాది మురళీధర్ , పి భూమయ్య , లోకే మనోహర్ రావు,




టక్కేగారి రాధాకిషన్ రావు, చిల్లప్పగారి అనురాగ్, మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర

**అనంతపురం**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ చేపట్టి న యువ గళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అనంతపురం జిల్లా ముఖ్య నే తలు పేర్కొన్నారు. నారా లోకేశ చేపట్టిన యువగళం పాదయా త్ర నెల్లూరు జిల్లా కావలి నియోజకవ ర్గంలో 2 వేలు కిలో మీటర్ల మైలురాయి ని దాటింది. ఈ సందర్భా న్ని పురస్క రించుకొని జిల్లాలోని పలు నియోజకవ ర్గాల్లో ఇనచార్జిలు, పార్టీ ముఖ్య నాయ కుల ఆధ్వర్యం లో యువగళానికి సం ఘీభావ యాత్ర నిర్వహించా రు. పార్టీ శ్రేణుల తో కలిసి ఆర్భాటంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతపురం అర్బనలో నియోజకవర్గ ఇనచార్జి, మా జీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించారు. వందలాది మంది నాయకులు, కార్య కర్తలతో కలిసి రాంనగర్లోని ఆ పార్టీ అర్బన కార్యాలయం నుంచి కోర్టు రోడ్డు,క్లాక్ టవర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు పాదయాత్ర చేశారు. ఎన్టీఆర్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహా నికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాదయా త్రలో లోకేశ జిందాబాద్, చంద్రబాబు నాయ కత్వం వర్ధిల్లాలి అని నినదించారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లోకేశ యువగళం పాదయాత్ర 2వేల మైలు రాయి దాటడం ద్వారా చరిత్రను సృష్టించారని ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో యువ గళం పాదయాత్ర నవచైతన్యాన్ని నింపిందని అన్నారు. పాదయాత్ర పూర్తైతే వైసీపీకి రాష్ట్రంలో నూకలు చెల్లి నట్లేనని ఆయన జోష్యం చెప్పారు.

# పొత్తులపై పార్టీల్లో గందరగోళం

**విజయవాడ, జూలై 13 :**

పొత్తు?. అన్న మాట వింటే చాలు?. జనసేన కేడర్ ముఖాల్లో ఇది అని చెప్పడానికి వీల్లేని రకరకాల భావాలు కనిపిస్తున్నాయట. ఫేస్ రీడింగ్‌లో కాకలు తీరిన వారు సైతం వాటికి అర్థాలు వెదుక్కోలేక కిందా మీదా అవ్వాల్సి వస్తోందట. అలా ఎందుకయ్యా?. అంటే, పొత్తులపై తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఒక్కో సందర్భంలో ఒక్కో రకంగా మాట్లాడుతుండడంతో?అడిగే వాళ్ళకు ఏం సమాధానం చెప్పాలో తెలియక వెర్రి చూపులు చూడాల్సి వస్తోందట కార్యకర్తలు. ఓ సందర్భంలో పొత్తు ఉంటుందని.. మరో సందర్భంలో మన మర్యాద తగ్గకుండా ఉంటుందని.. ఇంకో సందర్భంలో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తామని.. వేరే సందర్భంలో బీజేపీ లేకున్నా ఫర్వాలేదనే రీతిలో ? తీరుకో రకంగా పవన్ కామెంట్లు చేస్తుండడంతో కేడర్‌కు చుక్కలు కనిపిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇదంతా చాలదన్నట్టు తాజాగా మరో గందరగోళం మాట మాట్లాడారట పవన్. పూర్తిగా అధ్యయనం చేశాకే పొత్తులపై నిర్ణయం అనే రీతిలో మాట్లాడిన తాజా మాటలతో పార్టీ కేడర్‌కు దిమ్మ తిరిగి బొమ్మ కనబడుతోందట. అంటే ఇన్నాళ్ళు అధ్యయనం లేకుండానే అధినేత ఇన్ని రకాల మాటలు మాట్లాడారా అని వాళ్ళలో వాళ్ళే గుసగుస లాడుకుంటున్నారట.పొత్తులపై ఇప్పుడు కొత్తగా అధ్యయనం చేయడమేంటీ..? గతంలో అవన్నీ ఆలోచించకుండా ఏదో నోటికొట్టిన మాటలు మాట్లాడేశారా ఏంటీ? అని ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో కొత్త చర్చ మొదలైపోయింది. జనసేనకు ఉభయ గోదావరి జిల్లాల్లో తప్ప వేరే చోట అంతగా బలం లేదని, సీట్ల విషయంలో ఆ బలాబలాను బేరీజు వేసుకునే.. పోటీ గురించి ఆలోచించాలని గతంలో అన్నారు పవన్. మరి ఈ కామెంట్లు ఏ అధ్యయనం చేయకుండానే చేసేశారా..? ఒక ప్రధాన రాజకీయ పార్టీకి సారథ్యం వహిస్తున్న, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుదామనుకున్న వ్యక్తి మాట్లాడాల్సింది ఇలాగేనా? అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఒక పద్ధతంటూ లేకుండా ఏదో? గాలి పోగేసి ..ఇలా పూటకో మాట మాట్లాడితే క్రెడిబులిటీ దెబ్బ తినదా అంటూ.. తలలు పట్టుకుంటున్నారట జనసేన నేతలు. ఒక్కోసారి ఒక్కో రకంగా మాట్లాడితే ప్రజల్లో కామెడీ అయిపోవడంతో పాటు కేడర్ కూడా కన్ఫ్యూజనులో పడి.. అసలుకే మోసం వస్తుందని అంటున్నారు. ఆల్రెడీ పొత్తుల విషయంలో పవన్‌ది నిలకడలేని తత్వం అంటూ విమర్శలు వస్తున్నందున తాజాగా చేసిన అధ్యయనం కామెంట్స్ ఇంకా డ్యామేజ్ చేస్తాయని భయపడుతున్నారట పార్టీ సీనియర్స్. ఇప్పటికైనా మునిగిపోయిందేం లేదని, పూటకో మాట కాకుండా పొత్తు ఉంటుందా? ఉండదా? అన్న విషయంలో క్లారిటీగా ఉంటే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, అలా కాకుండా పిల్లి మొగ్గలు వేస్తూ పోతే? చివరికి అభాసుపాలవుతామని కంగారు పడుతోందట కేడర్.

# ఓల్డ్ సిటీలో ఫోన్ల ఎత్తాలంటే భయం

**హైదరాబాద్, జూలై 13:**

ఫోన్ వస్తే చాలు.. అక్కడి ప్రజా ప్రతినిధులు హడలెత్తిపోతున్నారు. ఫోన్ రింగ్ టోన్ వారి గుండేల్లో.. భయం గంట మోగిస్తోంది. ఒక్కసారి ఫోన్ ఎత్తితే.. గంట తిరిగే సరికి సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతుందట. చేతిలో ఫోన్ ఉంది కదా అని ఎడా పెడా మాట్లాడి అడ్డంగా బుక్ అవుతున్నారు. ఆ కాల్ రికార్డింగ్లు బయటకు వచ్చి వారిని వ్యక్తిగతంగా వేధించడమే కాదు.. పదవులకే ఎసరు తీసుకువచ్చేలా ఉందంటూ లబోదిబోమంటున్నారు.. పలువురు ప్రజాప్రతినిధులు.. ఈ పొలిటికల్ క్రైమ్ కథా చిత్రమ్ ఎక్కడిదో కాదు.. మన హైదరాబాద్ నగర కహానీనే..హైదరాబాద్ ఓల్డ్ సిటీ.. మాస్ ఏరియా అడ్డా. టైంపాస్ బ్యాచ్ లతో చార్మినార్ గల్లీలన్నీ హౌస్ ఫుల్. రాత్రంతా పిచ్చాపాటి ముచ్చట్లే. ఖాళీ దొరికితే చాలు బాతాఖానితో కాలం వెళ్లదీస్తారు. ఇలాంటి కొన్ని బ్యాచ్లు.. హైప్రొఫైల్ క్యాండెట్ లను టార్గెట్ చేస్తున్నాయి. ఫోన్ చేసి మరి రికార్డింగ్.. ట్యాపింగ్ కు పాల్పడుతోంది. ఇలా ఓ గ్యాంగ్ వేళాపాళ లేకుండా ప్రజా ప్రతినిధులకు ఫోన్స్ చేసి సమస్యలు విన్నవిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం, ప్రజలకు ఇచ్చిన హామీ ఏమైందని వేధిస్తోంది. వాళ్లు మాట్లాడిన మాటలను రికార్డ్ చేసిన అనంతరం సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేస్తోంది.ఇక ఆ ఆడియో చేసే రచ్చ అంతా ఇంతా కాదు. సీన్ రివర్స్ అయి.. సితార్ అవుతోందని ప్రజాప్రతినిధులు లబోదిబోమంటున్నారు.. అలా బయటికి వచ్చిన ఆ ఆడియో విన్న నెటిజన్లు సెటైర్లతో కామెంట్ బాక్స్ ను తెగ నింపేస్తున్నారు. దీంతో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వెళ్తుంది. ఫోన్ చేస్తే కోప్పడుతారన్న చెడ్డ పేరు కూడా పెద్ద లీడర్లకు వెంటాడుతోంది. ఈ ఎఫెక్ట్ ఎన్నికల సర్వేలో అటో.. ఇటో.. అని తేలుతుందని నెత్తిబాదుకుంటున్నారు.ఈ ఫీడ్ బ్యాక్.. ఫలానా ప్రజాప్రతినిధి గురించి ప్రజలు ఇలా మాట్లాడుకుంటున్నారంటూ హైకమాండ్ కు వెళ్తుందని.. దీంతో వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వాలా..? వద్దా..? అన్న ఆలోచనలో పార్టీ పెద్దలు ఉండే అవకాశం ఉందని నాయకులు తెగ మదనపడుతున్నారు.. అయితే, కొంత మంది చేసే కాల్స్ తమ నెత్తిమీదకు తీసుకువస్తాయని చివర వరకు వాళ్లు కూడా ఊహించలేకపోతున్నామని.. అందుకే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని నాయకులు బాహటంగా మొత్తుకుంటున్నట్లు పేర్కొంటున్నారు.పేరు మోసిన లీడర్లు.. కొత్త కొత్త ఫోన్ నెంబర్లతో ఫోన్ వస్తే.. ఫోన్ ఎత్తడానికి వంద సార్లు ఆలోచిస్తున్నట్లు సమాచారం.. ఇలాంటి ఫేక్ కాల్స్ పై గతంలో చాలా మంది ఫిర్యాదు చేశారు. దీంతో పలువురిపై కేసులు సైతం నమోదయ్యాయి. అయితే, ఇప్పుడు మళ్లీ ఇప్పుడు స్టార్ట్ అవ్వడంతో.. పొలిటికల్ కెరీర్ కు ఎక్కడ స్టాప్ పడుతుందోనని.. మదనపడుతున్నారు.. ఏదీఏమైనా.. ఈ నయా.. ఫోన్ పొలిటికల్ క్రైమ్ కథా చిత్రమ్.. ఇప్పుడు పాతబస్తీలో తెగ హాట్ టాపిక్ గా మారింది.

# ఫ్రీ కరెంట్... పేటెంట్ ఫైట్

**హైదరాబాద్, జూలై 13 :**

ఉచిత విద్యుత్ పై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య వార్ నడుస్తోంది. కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఉచిత విద్యుత్ పై రేవంత్ వ్యాఖ్యలు వక్రీకరించి రాద్ధాంతం చేస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ పై మాటల యుద్ధం జరుగుతోంది. అయితే ఉచిత విద్యుత్ స్టార్ట్ చేసిందే కాంగ్రెస్ అంటున్నారు ఆ పార్టీ నేతలు. తెలంగాణలో కాంగ్రెస్ జోరు పెరుగుతున్న వేళ బీఆర్ఎస్ పవర్ రాజకీయం మొదలు పెట్టిందని ఆ పార్టీలు నేతలు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి, కాంగ్రెస్ కు ఉచిత విద్యుత్ రద్దు అంటుందంటూ బీఆర్ఎస్ ఆగమాగం చేస్తుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలైన ఉచిత విద్యుత్ నే కేసీఆర్ కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రారంభించిన ఉచిత విద్యుత్ ను తన పథకాల లాగా రద్దు చేసే ధైర్యం చేయలేకపోయారంటున్నారు. ఉచిత విద్యుత్ విషయంగా బీఆర్ఎస్ అవసర రాద్ధాంం చేస్తుందని కాంగ్రెస్ నేతలు బదులిస్తున్నారు.కర్ణాటక ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. పార్టీలోకి ఇతర పార్టీల నేతలు క్యూకట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ జోరుకు అడ్డుకట్టవేసేందుకు బీఆర్ఎస్ ఉచిత విద్యుత్ పై రాద్ధాంతం చేస్తుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రేవంత్ రెడ్డి అమెరికాలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి... కట్ పేస్ట్ నైపుణ్యంతో ఒక వీడియో బయటకు తీసుకొచ్చారని మండిపడుతోంది. రైతులకు ఉచిత విద్యుత్ కు కాంగ్రెస్ వ్యతిరేకమనే ప్రచారం తెర మీదకు తెచ్చి.. పార్టీ నేతలంతా రోడ్డు మీదకు రావాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చిందన్నారు. కాంగ్రెస్ కు ప్రజల్లో మద్దతు పెరుగుతున్న వేళ రాజకీయంగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ఇలా అసత్యాలు ప్రచారం ప్రారంభించిందని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధు యాష్కీ గౌడ్, పొన్నం ప్రభాకర్ లాంటి వారు బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చినట్లు రుజువుచేస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి సవాల్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రారంభించిందే కాంగ్రెస్ అని పార్టీ నేతలు తెలిపారు. 2004 ఎన్నికల సమయంలో అప్పటి సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ సాధ్యం కాదని, అదే చేస్తే రైతులు కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని వ్యాఖ్యానించారు. దీనికి కౌంటర్ గా అప్పటి సీఎల్పీ నేత వైఎస్సార్ తన పాదయాత్రలో ఉచిత విద్యుత్ హామీ ఇచ్చారు. రైతులు కాంగ్రెస్ నేతగా వైఎస్సార్ ఇచ్చిన హామీని నమ్మారు. అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి కాంగ్రెస్ ఉచిత విద్యుత్ హామీని అమలుచేసింది. అప్పటి నుంచి రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలు ప్రారంభం అయిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఆ తరువాత రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ కు నిర్ణయం కూడా అమలుచేశామన్నారు.రైతులు, మహిళలు, యువతే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టో సిద్ధం అవుతుందని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క అన్నారు. దీనిని పసిగట్టిన బీఆర్ఎస్ ఏం చేయాలో తెలియక, అంతు చిక్కని పరిస్థితుల్లో దుష్ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. రైతులకు ఇంకా ఎంత మేలు చేయాలని నిరంతరం ఆలోచించే పార్టీ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ సమయాన్ని తగ్గించాలనే ఆలోచన తమకు లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ కచ్చితంగా రైతు పక్షపాత పార్టీగా..అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి వారికి మేలు చేసే నిర్ణయాల దిశగానే అడుగులు వేస్తామని భట్టి స్పష్టం చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ బడ్జెట్ కేటాయింపుల్లో రైతులకు రెట్టింపు కేటాయింపులు..డబుల్ ఆదాయం వచ్చేలా నిర్ణయాలు ఉంటాయని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

# టీబీజేపీలో కొత్త దృశ్యం...

**హైదరాబాద్, జూలై 13:**

తెలంగాణ బీజేపీలో ఇప్పుడు కొత్త దృశ్యం కనిపిస్తోంది. ద్వితీయ శ్రేణిలో ఈ కల్లోలం స్పష్టంగా కనిపిస్తున్నట్టు చెబుతున్నాయి పార్టీ వర్గాలు. టీ బీజేపీ కొత్త అధ్యక్షుడే అందుకు కారణం అన్నది ఆ వర్గాల మాట. పార్టీ రాష్ట్ర కమిటీలో మార్పులు చేర్పులు ఉంటాయని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే తన టీంలో కొంత మందిని మార్చి కొత్తవారికి అవకాశం ఇస్తారని ప్రచారం జరిగింది. రాష్ట్ర పదాధికారుల్లో కొంత మందికి ఉద్వాసన ఉంటుందని, జిల్లా అధ్యక్షులను సైతం తప్పిస్తారన్న చర్చ ఇప్పటికే జరుగుతోంది. మార్పులు ఉంటే తమకు ఛాన్స్ ఇవ్వాలని ఈపాటికే బండి దగ్గర లాబీయింగ్ కూడా చేసేశారట కొందరు నాయకులు. అయితే వివిధ కారణాలతో అలాంటి మార్పులు ఏమీ జరగలేదు. కానీ? తనను తప్పించడానికి కొద్ది రోజుల ముందే కొత్తగా దాదాపు100 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యుల్ని నియమించారు బండి సంజయ్.అయితే? ఇప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మారారు. కిషన్ రెడ్డి పాత కమిటీలను ఉంచుతారా? లేక సొంత టీమ్‌ని ఏర్పాటు చేసుకుంటారా అన్న ఆందోళన కొందరు నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందట. మార్పులు జరిగితే మా పదవులు ఉంటాయా? ఊడతాయా అని పార్టీ ముఖ్యులందరి దగ్గర ఆరాతీస్తున్నారట అలాంటి భయాలున్న నాయకులు. కొత్త అధ్యక్షుడు వచ్చినప్పుడు కమిటీల్లో మార్పులు జరగడం కామన్. ఎవరు పగ్గాలు చేపట్టినా? తన సొంత జట్టు కావాలని కోరుకోవడం సాధారణంగా జరిగేదే. కానీ?పదవులు చేపట్టి ఎక్కువ రోజులు కానివారు, ఎన్నికల టైంలో పార్టీలో క్రియాశీలకంగా ఉండాలనుకుంటున్న నాయకులే ఇప్పుడు ఎక్కువగా టెన్షన్ పడుతున్నట్టు తెలిసింది.మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు పెద్దగా టైం లేనందున ఇప్పుడు కిషన్ కొత్త జట్టును ఏర్పాటు చేసుకుంటారా? లేక ఉన్నవాళ్ళతోనే లాగించేస్తారా అన్న చర్చ కూడా నేతల మధ్య జరుగుతున్నట్టు తెలిసింది. ఈ విషయంలో కిషన్‌రెడ్డి కూడా ఇప్పటిదాకా నోరు విప్పలేదు. మార్పులు ఉంటాయనిగాని, ఉండవని గాని చెప్పకపోవడంతో నేతల్లో టెన్షన్ ఇంకా పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఏ నిర్ణయమైనా ? సమష్టిగానే ఉంటుందన్న సంకేతాలు మాత్రం వస్తున్నాయట. పూర్తిగా కాకున్నా.. కొంతమేరకైనా?. మార్పులు ఉండవచ్చని, అదికూడా పార్టీ కేంద్ర నాయకత్వం సూచనల మేరకేనన్న ప్రచారం కూడా జరుగుతోంది. మొత్తానికి? ఈ పరిణామాలతో ప్రస్తుత కమిటీలో ఉన్న కొందరిలో మాత్రం గుబులు మొదలైందట. పార్టీ పదవులు ఊడకుండా ఎవరి పరిధిలో వారు లాబీయింగ్ చేస్తున్నట్టు తెలిసింది.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే ఆగం చేయవట్టే

**-రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు ఉరి తీసి దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**-కాంగ్రెస్ సర్కార్‌తో రైతులకు కష్టాలు తప్పవు**

**-రేవంత్‌రెడ్డి మాటల్లోఆంతర్యంపై ఆలోచన చేయాలే**

**-మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్**

**మంథని**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే రైతులను, ప్రజలను ఆగం చేసేలా ఆ పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. వ్యవసాయానికి రైతులకు మూడు గంటల కరెంటు చాలన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను నిరసిస్తూ గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని పవర్‌హౌజ్ కాలనీ సబ్ స్టేషన్ ముందు జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు ఉరి తీసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని, అధికారంలోకి రాకముందే రైతులకు మూడు గంటలు చాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు మేలు చేయలేదని, ఈనాడు అధికారం కోసం రైతుల ఉచిత 24గంటల కరెంటును వద్దంటున్నారని, ఇలాంటి నైజం కల్గిన కాంగ్రెసపార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని, రైతులను రాజుగా చేయాలన్న సంకల్పంతో అనేక



పథకాలను అమలు చేస్తున్నారని ఆయన గుర్తుచేశారు. రైతులపట్ల చిన్నచూపు చూస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటల్లో ఆంతర్యం ఏమిటని ఆలోచన చేయాల్సిన అవసరం రైతులు, ప్రజలపైఉందన్నారు. కరెంటు కోసం సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడ్డ రైతుల ముఖాల్లో ఆనందం చూడాలని 24గంటలు, వ్యవసాయానికి తగిన సాగునీరును బీఆర్ఎస్‌ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్నారని, ఏ పార్టీ నాయకులు ప్రజల, రైతుల మేలు కోరుతున్నారో అర్థం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొట్టే రమేష్, ఎంపీటీసీ మిర్యాల ప్రసాదరావు, కౌన్సిలర్‌లు వీకే రవి, సీపతి బానయ్య, కుర్ర లింగయ్య, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, నాయకులు గుండా పాపారావు, మంథని లక్ష్మణ్, కడాల సంపత్, ఎరుకల రవి, ప్రబాకర్‌రెడ్డి, బడికెల సది, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 60 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు

**హైదరాబాద్, జూలై 13:**

రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. వానాకాలం పంటకు సంబంధించి చాలా మంది పంటలు వేసేందుకు వెనకాముందు అవుతున్నారు. కొందరు ఇప్పటికే మొక్కజొన్న, పత్తి వేయగా.. మొక్కలు మొలవడం లేదు. ఈ పంటలకు ఇదే నెల అత్యంత కీలకం కావడం, 60 శాతానికి పైగా మండలాల్లో వర్షాలు లేక సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ ఏడాది రుతుపవనాల రాకే ఆలస్యమైంది. తర్వాత కూడా అడపాదడపా కొద్దిపాటి వర్షాలు మాత్రమే కురిశాయి. ఆ తర్వాత నుంచి వానలు లేవు. దీంతో ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఒకటికి రెండు సార్లు విత్తనాలు వేసినా అవి మొలకెత్తకపోవడంతో నష్టపోతున్నారు. అధిక విస్తీర్ణంలో పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేసిన రైతులు రోజూ వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలోనే రానున్న వారం పది రోజులు రైతులకు అత్యంత కీలకం కాబోతున్నాయి. తెలంగాణలో 23 జిల్లాల్లో కురవాల్సిన వానకంటే తక్కువగా కురవగా.. పది జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. ఆ పది జిల్లాల్లోనూ కొన్ని మండలాల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. మొత్తం 612 మండలాలకు గాను.. 376 మండలాల్లో వర్షపాతం నమోదు అయింది. ఇందులో 39 మండలాల్లో లోటు అతి తీవ్రంగా ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. కురవాల్సిన వర్షం కంటే 20 నుంచి 59 శాతం వరకు తక్కువ పడితే లోటు గాను 60 నుంచి 99 శాతం వరకు తక్కువ కురిస్తే తీవ్రమైన లోటుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి జులై 11వ తేదీ వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 197.5 మి.మీ కాగా, 150.4 మి.మీ కురిసింది. దీని ప్రకారం చూస్తే రాష్ట్రం మొత్తం మీద లోటు 24 శాతం మాత్రమే. కానీ మండలాల వారీగా చూసినప్పుడు 60 శాతానికి పైగా మండలాల్లో లోటు, ఎక్కువ లోటు ఉండడం ఆందోళన కల్గిస్తోంది. రాష్ట్రంలో వార్షిక సాధారణ వర్షపాతం 919 మి.మీ కాగా.. వానా కాలంలోనే 738.6 మి.మీ కురవాల్సి ఉంది. కీలకమైన జులైలో సాధారణ వర్షపాతం 229.1 మి.మీ కాగా ఇప్పటి వరకు 77.8 మి.మీ పడింది. వాస్తవానికి 11వ తేదీ వరకు కురవాల్సింది 68.1 మి.మీ మాత్రమే. ఇలా చూసినప్పుడు 14 శాతం అధికంగా కురిసినట్లే. జిల్లాలు మండలాల వారీగా చూసినప్పుడు అత్యధిక



శాతం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది జులైలో 11వ తేదీ నాటికి 245.1 మి.మీ వర్షపాతం నమోదు అయింది. దీంతో పోలిస్తే ఈ ఏడాది 68 శాతం తక్కువ వర్షం కురిసింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ నివేదిక ప్రకారం ఎక్కువ జిల్లాల్లో లోటు 20 నుంచి 30 శాతం మాత్రమే ఉంది. కానీ ఈ జిల్లాల్లో మండలాల వారీగా పరిశీలించినప్పుడు తీవ్రత అధికంగా ఉంది. అలాగే కొత్తగూడెం జిల్లాలో 31 శాతం లోటు వర్షపాతం నమోదు అయింది. కానీ ఆ జిల్లాలోని పినపాక, కరకగూడెం, మణుగూరు, చర్ల, గుండాల మండలాల్లో 55 నుంచి 64 శాతం వరకు వర్షపాతం లోటు నమోదు అయింది. మహబూబాబాద్ జిల్లాలో 37 శాతం లోటు ఉంది. కానీ కొత్తగూడ, గూడూరు, బయ్యారం, ఇంగుర్తి, నరసింహులుపేట, కురవి మండలాల్లో 60 శాతం వరకు లోటు ఉంది. నిర్మల్ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైంది. బాసర మండలంలో 64 శాతం లోటు ఉంది. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, సూర్యాపేట, మహబూబ్ నగర్ ఇలా పలు జిల్లాల్లో ఎక్కువ మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి . అత్యధికంగా ఖమ్మం జిల్లాలో ఎక్కువ లోటు ఉండడంతో పాటు అత్యధిక మండలాల్లో 50 నుంచి 80 శాతం వరకు లోటు ఉంది. కొన్ని జిల్లాల్లోని పలు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయింది. వికారాబాద్ జిల్లాలో 6 మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ నమోదు అయింది. నారాయణ పేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో కొన్ని మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

# 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆరా... కేటీఆరా..?

**హైదరాబాద్, జూలై 13:**

అన్నీ అనుకున్నట్టుగా జరిగి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ముఖ్యమంత్రి అయ్యేది ఎవరు? కేసీఆరా?.. కేటీఆరా?.. ఈ చర్చ గత కొంతకాలంగా జరుగుతున్నది. ముచ్చటగా మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని స్వయంగా కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ, కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినా ఐదారు నెలలు మాత్రమే కంటిన్యూ అవుతారనే టాక్ ఆ పార్టీ నేతల్లో వినిపిస్తున్నది. లోక్‌సభ ఎన్నికలకు ముందో లేక తర్వాతో కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాష్ట్ర బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కేసీఆర్ ఇమేజ్‌తోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లి గెలవాలన్నది బీఆర్ఎస్ వ్యూహం. గెలిచిన తర్వాత సీఎం ఎవరవుతారన్నది ఆ పార్టీకి మాత్రమే సంబంధించిన వ్యవహారం. ఎన్నికలకు ముందే కేటీఆర్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని బీఆర్ఎస్ భావించడం లేదు. అలాంటి ప్రకటన చేస్తే అది దుస్సాహసమే అవుతుందని ఆ పార్టీకి తెలుసు. అందుకే బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం..సౌత్ ఇండియాలోనే థర్డ్ టైమ్ సీఎం అయిన రికార్డు కేసీఆర్‌కే సొంతం అని కేటీఆర్ పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలు అయిపోగానే జరిగే లోక్‌సభ ఎన్నికలపై కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టనున్నారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అందులో చేరే అవకాశాలున్నట్టు ఇప్పటికే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జాతీయ రాజకీయాల్లో యాక్టివ్ రోల్ పోషించాలన్నది కేసీఆర్ ఆలోచన. అందుకే అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తూ పక్కా వ్యూహంతో గులాబీ బాస్ అడుగులేస్తున్నారు. రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టును క్రియేట్ చేసి కేటీఆర్‌కు ఆ బాధ్యతలను కేసీఆర్ అప్పగించారు. పార్టీకి అధ్యక్షుడు కేసీఆరే అయినా బీఆర్ఎస్‌గా పేరు మార్చిన తర్వాత రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన మొత్తం వ్యవహారాలను కేటీఆరే చక్కదిద్దుతున్నారు. మరోవైపు పాలనా వ్యవహారాల్లోనూ చురుగ్గా ఉన్నారు. డీఫ్యాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారనే ముద్ర ఆయనపై ఉండనే ఉన్నది. అనేక శాఖలకు సంబంధించిన సమీక్షా సమావేశాల్లోనూ పాల్గొంటున్నారు. ఇటీవల జిల్లాల పర్యటన సందర్భంగా అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను కూడా కేటీఆరే ప్రకటిస్తున్నారు. సీఎం తరహాలోనే ఢిల్లీకి స్పెషల్ ఫ్లయిట్‌లలో వెళ్తున్నారు. రాష్ట్ర పర్యటనల్లో హెలికాప్టర్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. కేసీఆర్‌ను కలవడానికి ఎమ్మెల్యేలకు తగిన అవకాశాలు లేకపోవడంతో వారు కేటీఆర్‌ను కలిసి పనులు చక్కదిద్దుకుంటున్నారు. ఆయనకు దగ్గరైతే పార్టీలో పదవులు, స్థానం, టికెట్ ఖాయమనే భావన లీడర్లలో నెలకొన్నది. కేసీఆర్ తర్వాత ఎవరు అని పార్టీ నేతలను ప్రశ్నిస్తే వెంటనే కేటీఆర్ అనే సమాధానమే వినిపిస్తున్నది. పార్టీలో ట్రబుల్ షూటర్‌గా హరీశ్‌రావుకు గుర్తింపు ఉన్నా నిర్వహణ విషయంలో మాత్రం కేసీఆర్ తర్వాత కేటీఆర్ అనేది స్థిరపడింది. తాజాగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇద్దరు సొంత పార్టీ నేతల మధ్య విభేదాల పరిష్కారంలో భాగంగా తాటికొండ రాజయ్యను ప్రగతి భవన్‌కు రావాల్సిందిగా ఆదేశించింది కూడా కేటీఆరే. దేశానికి కేసీఆర్.. రాష్ట్రానికి కేటీఆర్ అనేది ఎస్టాబ్లిష్ అయింది. ప్రాంతీయ పార్టీగా దాదాపు ఇరవై ఏండ్లకు పైగా కొనసాగిన టీఆర్ఎస్ గతేడాది దసరా నుంచి బీఆర్ఎస్‌గా మారింది. జాతీయ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యి నేషనల్ పార్టీగా గుర్తింపు పొందాలన్నది ఆ పార్టీ టాస్క్. కేంద్రంలో చక్రం తిప్పే స్థాయికి ఎదగాలన్నది దీర్ఘకాలిక



వ్యూహం. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగానే నాన్-బీజేపీ, నాన్-కాంగ్రెస్ ఫ్రంట్ పేరుతో పలు ప్రాంతీయ పార్టీలతో కేసీఆర్ సంప్రదింపులు జరిపారు. కానీ అది అనుకున్న తీరులో సక్సెస్ కాలేదు. బీఆర్ఎస్ పేరుతో ఒంటరిగానే వెళ్లేలా ఇతర రాష్ట్రాల్లోకి ఎంట్రీ అవుతున్నారు. మహారాష్ట్రలో వందలాది మందిని చేర్చుకుంటూ జిల్లా కేంద్రాల్లో పార్టీ ఆఫీసులను ఓపెన్ చేస్తున్నారు. పార్టీ బలపడే యాక్షన్ ప్లాన్‌తో బహిరంగసభలను నిర్వహిస్తున్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ స్లోగన్‌తో తనదైన శైలిలో ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ ఎంట్రీకి ప్లాన్ చేస్తున్నారు. ఎంపీ సీట్ల సంఖ్యను పెంచుకోవడంపై దృష్టి పెట్టారు. ఒక పొలిటికల్ ప్రెషర్ గ్రూపుగా ఎస్టాబ్లిష్ కావాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. కేంద్రంలో ఏర్పడేది సంకీర్ణ ప్రభుత్వమేననే భావనతో ఏ కూటమి అధికారంలోకి వచ్చినా అందులో చేరడానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌తో సమదూరం పాటిస్తున్నట్టు పైకి కనిపిస్తున్నా ప్రధాని మోడీతో కేసీఆర్ ఇప్పటికే రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత పేరు తెరపైకి రావడం, మూడుసార్లు ఈడీ విచారించడంతో దర్యాప్తు సంస్థలను బీజేపీ ఉసిగొల్పుతున్నదంటూ కేసీఆర్ ఫైర్ అయ్యారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నదంటూ బహిరంగంగా విమర్శించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి కాంగ్రెస్‌పైకి బాణం ఎక్కుపెట్టారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు సంబంధమే లేదంటూ స్టేట్‌మెంట్స్ ఇచ్చినా జూన్ చివరి వారంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఇవి బీజేపీకి దగ్గరయ్యే పొలిటికల్ మీటింగులనే ఊహాగానాలు వచ్చాయి.

ఈ సమయంలోనే బీజేపీకి బీ-టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్‌గాంధీ కామెంట్ చేశారు. పదేండ్లుగా కేంద్రంలో అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా గద్దెనెక్కేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే భారత్ జోడో యాత్ర చేపట్టింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పవర్‌లోకి రావడంతో ఆశలు చిగురించాయి. తదుపరి జాబితాలో తెలంగాణ చేరింది. ఎలాగూ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో తిరిగి పవర్‌లోకి వస్తామన్న నమ్మకం ఆ పార్టీలో ఉన్నది. ఈ ప్రభావంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈసారి సీట్లు పెరుగుతాయని ఆశలు పెట్టుకున్నది. తగిన సంఖ్యా బలం లేకుంటే యూపీఏ కూటమిలో లేని ప్రాంతీయ పార్టీల సహకారాన్ని కోరే ఆలోచనా లేకపోలేదు. బీజేపీకి బీఆర్ఎస్ బీ-టీమ్ అంటూ ఇప్పుడు ఆరోపిస్తున్నా, గులాబీ పార్టీతో పొత్తు ఉండదని రాహుల్ తెగేసి చెప్పినా భవిష్యత్తులో మద్దతు కోరే అవకాశాలూ ఉన్నాయి. సరిగ్గా అలాంటి ఆప్షన్‌తోనే అఖిలేశ్ ద్వారా కేసీఆర్ తన వంతు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. యూపీఏ అయినా, ఎన్డీఏ అయినా సంకీర్ణ సర్కార్‌లో బీఆర్ఎస్ చేరిక అనివార్యమయ్యేలా కేసీఆర్ పావులు కదుపుతున్నారు. పాలిటిక్స్‌లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్న ఫిలాసఫీకి తగినట్టుగా బీఆర్ఎస్ దూరదృష్టితో అడుగులేస్తున్నది. జాతీయ స్థాయిలో చక్రం తిప్పే చాణక్య వ్యూహంతో కేసీఆర్ వ్యవహరిస్తున్నారు. కేంద్రంలో కేసీఆర్.. రాష్ట్రంలో కేటీఆర్ ఫార్ములా వర్కౌట్ కావాలన్నది ఆ పార్టీ వ్యూహం. నౌ ఆర్ నెవర్ తరహాలో ఇప్పుడు కాకపోతే ఇక కేటీఆర్ సీఎం అయ్యేదెప్పుడు అనే చర్చలకు ఈ ఏడాది చివర్లోనే ఫుల్‌స్టాప్ పడనున్నది. కేసీఆర్ ఫొటోతోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లినా కాబోయే సీఎం ఎవరనేది కాలం తేల్చనున్నది.

## కే బి ఆర్ పురం లో ఘనంగా గంగమ్మ జాతర

**తిరుపతి**

తిరుపతిజిల్లా పుత్తూరు మండలం,కే బి ఆర్ పురం దళిత వాడ లో గంగమ్మ జాతర ఘనంగా నిర్వ హించారు.గ్రామాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించి, ఉద యం అమ్మవారికి పంచామృతాభిషే కం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదా లు పంచిపెట్టారు.రాత్రి గంగమ్మ శిర స్సు ను అంగరంగ వైభవంగా అలంక రించి లోకమాత పచ్చి గరిగశిరస్సును తలపై పెట్టుకొని బాణ సంచా, మంగళ వాయిద్య నడు మ పురవీదుల్లో విహ రింపచేశారు. గ్రామంలో వాడవాడలా పూజల తో,మంగ ళహారతులతో మొ క్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ముందు ఏర్పాటుచేసిన గెరిగి డాన్స్ యువ తను పుల కరింపచేసింది.దేవా లయ ప్రాంగణంలో చేపట్టిన సాం స్కృ తిక కార్యక్రమాలు మరియు పిండి దీపాలతో భక్తు లను ఆకర్షింప చేశా యి. ఉద యం వరకు గ్రామంలో విహరించి దేవా లయ ప్రాంగనంలో ఏర్పాటు చేసిన గుడిసెలో భక్తులకు నిజస్వరూప దర్శ నం కల్పించా రు. ఉదయం నుండి భక్తులు అమ్మవారికి పెద్దసంఖ్యలో మొక్కులు చెల్లించుకొ న్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుం డ నిర్వాహకులు తగిన ఏర్పాట్ల తో పాటు, ఉదయం నుండి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్య క్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.

## వలంటీర్లపై వ్యాఖ్యలు నేపథ్యంలో పవన్ కల్యాణ్ పై కేసు నమోదు

**విజయవాడ జూలై 13**

ఏలూరు వారాహి యాత్రలో వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు అయ్యింది. పవన్ కళ్యాణ్‌పై నిన్న విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ 228 సచివాలయంలో పనిచేస్తున్న అయోధ్య నగర్‌కు చెందిన దిగమంటి సురేష్ బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. 405/ 2023 కింద ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. పవన్ కల్యాణ్ పై సెక్షన్ 153, 153ం, 505(2) ఎఖఅ సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది.సెక్షన్ 153 ప్రకారం పవన్ మాటల మూలంగా రెండు వర్గాల మధ్య గొడవలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందంటూ కేసు నమోదైంది. 153 ం కింద రెండు మతాలు, రెండు కులాల మధ్య విద్వేషాలుకు అవకాశం ఉందంటూ మరో సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. 505(2) కింద తాను చెబుతున్నది రూమర్ అని తెలిసినప్పటికీ కావాలని చెప్పడంతో గొడవలు జరిగే అవకాశం ఉందంటూ మరో సెక్షన్ కింద కేసు నమోదు అయ్యింది. మొత్తానికి సెక్షన్స్ అన్నీ వాడేసి మరీ కేసు ఫైల్ చేశారు. వాలంటీర్ వ్యవస్థపై ప్రభుత్వాన్ని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇన్ని వ్యవస్థలు ఉండగా వాలంటీర్లతో పనేంటి? అని ప్రశ్నించారు. ప్రజలను అదుపు చేయడానికే వాలంటీర్ వ్యవస్థను తెచ్చారని ఆరోపించారు. వాలంటీర్లు సేకరించిన డేటా ఎక్కడికి వెళ్తుంది? అని ప్రశ్నించారు. తాను చెప్పేది అందరు వాలంటీర్ల గురించి కాదన్నారు. ఈ డేటా వేరే వాళ్ల చేతుల్లోకి వెళ్తోందని తెలిపారు. పది మంది ఇంటింటికీ తిరుగుతుంటే ఎలా? అని ప్రశ్నించారు. వాలంటీర్లకు 5 వేలు ఇచ్చి ఇంట్లో దూరే అవకాశమిచ్చారని, ప్రతి ఇంటి డేటా అంతా వాలంటీర్లకి తెలుసన్నారు. ఎవరు ఎక్కడికి వెళ్తున్నారో అంతా వాళ్లకి తెలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్దేశం మరోలా ఉండవచ్చు.. సెన్సిటీవ్ ఇన్ఫర్మేషన్ బయటకు వెళ్తే ఎలా? అని పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు.

## అప్పన్నకు వైభవంగా స్వర్ణ తులసీదళార్చన

**విశాఖపట్నం**

సింహాచలం ఆలయ అర్చకులు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు స్వర్ణ తులసీదళార్చన , జరిపించారు గురువారం, ఉదయం స్వామివారికి స్వర్ణ తులసీదళార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన చేయించుకుంటు న్నారు, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవం గా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్ర దాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ



సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ తులసీదళార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

## కేసిఆర్ అనవసరంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నడంటా..?

**కాంగ్రెస్ వాళ్లు 3గంటలు ఇస్తరట**

**పాత రోజులు మళ్ళీ మనకు కావాలా..?**

**కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మాటలపై రైతులు ఆలోచన చేయాలి**

**అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టాలని చూస్తున్న వారిని తరిమి కొట్టాలి**

**రైతులంతా ఓకే కులం..పార్టీలతో రైతులకు సంబంధం ఉండదు**

**కేసిఆర్.. పార్టీలకు,కులాలకు,రాజకీయాలకు అతీతంగా రైతులను అక్కున చేర్చుకున్నాడు**

**- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



**మోర్తాడ్**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో సుమారు 10 కోట్ల వ్యయంతో చేపట్టే బి.టి రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. 2.90 కోట్లతో తక్కురూ వాడ నుండి కుకునూర్ లింక్ వరకు బిటి రోడ్ నిర్మాణం పనులకు మోర్తాడ్ పెద్దవాగు రోడ్డు పై శంకుస్థాపన,6.80 కోట్ల వ్యయంతో మోర్తాడ్ నుండి బషీరాబాద్ వయా వడ్యాట్ బిటి రోడ్ డబుల్ లైన్ పనులకు మోర్తాడ్ మార్కెట్ వద్ద, వడ్యాట్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులను,ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు..ముఖ్యమంత్రి కేసిఆర్ గారి సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పరంపర నిరంతరాయంగా కొనసాగుతుందని చెప్పారు. మోర్తాడ్ ప్రాంత రైతులకు ప్యాకేజీ 21 ద్వారా ప్రతి 3ఎకరాలకు ఒక ఔట్లెట్ పెట్టి,మిషన్ భగీరథ లాగా ఇంటింటికీ నల్లా నీరు ఇచ్చినట్టు వ్యవసాయ పొలాలకు నీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వర్షాలు రాకున్నా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కేసిఆర్ రైతు బంధు,రైతు భీమా,24 గంటల ఉచిత విద్యుత్,కరువు కాలంలో కూడా కాళేశ్వరం నీళ్లు ఇస్తూ రైతులకు భరోసాగా నిలబడితే కాంగ్రెస్ పార్టీ వాళ్ళేమో రైతులకు హాని తలపెట్టే మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసిఆర్ అనవసరంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నడు, మేమొస్తే 3గంటల కరెంట్ ఇస్తమని కాంగ్రెస్ వాళ్ళు అన్యాయంగా,దుర్మార్గంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి పూట 3గంటల కరెంట్ ఇచ్చి రైతులను గోసపెట్టిన పాత రోజులు మళ్ళీ మనకు కావాలా..? కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మాటలపై రైతులు ఆలోచన చేయాలని మంత్రి కోరారు. అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టాలని చూస్తున్న వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రైతులంతా ఓకే కులం..పార్టీలతో రైతులకు సంబంధం ఉండదన్నారు. సీఎం కేసి ఆర్.. పార్టీలకు,కులాలకు,రాజకీయాలకు అతీతంగా రైతులను అక్కున చేర్చుకున్నాడని గుర్తు చేశారు. కేసిఆర్ ఇచ్చే నీళ్లు,కరెంట్ ఒక్క బిఆర్ఎస్ రైతుల పొలాల్లోకే పోవు కదా..రైతులందరి ప్రయోజనాల కోసమే ఆలోచించే వ్యక్తి కేసిఆర్ అని అన్నారు. మంచి చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని రాజకీయాలకు అతీతంగా రైతులు,ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకోవాలన్నారు. అభివృద్ధి చేయడం మా వంతు...మాకు బలాన్ని చేకూరుస్తూ ఓటుతో ఆశీర్వదించడం మీ వంతు అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కేసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత చర్చ జరగాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కోటపాటి నర్సింహ నాయుడు,స్థానిక ప్రజాప్రతినిధులు,మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

**గూడూరు**

కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించిన వాలంటరీలపై సినీ హీరో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వాలంటరీలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గూడూరు పట్టణంలో వాలంటరీలు నిరసన ర్యాలీ నిర్వహించారు

గూడూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు వాలంటరీలు నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ ని దగ్ధం చేశారు వాలంటరీ రోజా మాట్లాడుతూ వాలంటరీలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కరోనా విపత్కర పరిస్థితిలో పవన్ కళ్యాణ్ ఎక్కడున్నాడో చెప్పాలని కానీ ఆ సమయంలో కూడా ప్రజలకు సేవలు అందించామని గుర్తు చేశారు పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా వాలంటరీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయేషా ,కటమ్మ,సూర్య, శ్రీనాథ్, సురేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు .

# ఉస్తాద్' నుంచి 'ఆకాశం అదిరే..' సాంగ్




'మత్తువదలరా' వంటి వైవిధ్యమైన కథాంశాలున్న సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న యంగ్ హీరో శ్రీసింహా కోడూరి కథానాయకుడిగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్'. ఆగస్ట్ 12న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై 'ఉస్తాద్' చిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు. ఈ మూవీ అనౌన్స్‌మెంట్ నుంచి అందరి అటెన్షన్‌ను సంపాదించుకుంది. రీసెంట్‌గా విడుదలైన మూవీ టీజర్, 'రోజు...' అనే సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా ఈ సినిమా నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్ రిలీజైంది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ ఎనర్జిటిక్‌గా యూత్‌కు నచ్చేలా ఉంది. ఎవరైతే బైక్స్‌ను బాగా ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుంది. ఉస్తాద్ అనే తన బైక్‌ను ఇష్టపడే హీరో గురించి ఈ పాటలో చూపించారు. అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్రను పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాల భైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు. వీరిద్దరి ఎనర్జిటిక్ వాయిస్‌కు అకీవా.బి అందించిన మ్యూజిక్ నెక్ట్స్ రేంజ్‌లో కనెక్ట్ అవుతుంది.

శ్రీసింహ మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కనిపించబోతున్నారు. బలగం ఫేమ్ కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్. డిఫరెంట్ మూవీస్, పరిమిత బడ్జెట్‌లతో రూపొందుతోన్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అను హాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహా, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలక పాత్రల్లో నటించారు. అకీవా. బి సంగీతాన్ని అందిస్తున్నారు.

నటీనటులు: శ్రీసింహా కోడూరి, కావ్యా కళ్యాణ్ రామ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, అను హాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహా. రవి శివ తేజ, సాయి కిరణ ఏడిద తదితరులు

# నార్నే నితిన్ హీరోగా ప్రారంభమైన సినిమా




టాలీవుడ్ ప్రెస్టీజియస్ నిర్మాణ సంస్థల్లో ఒకటైన జీఏ 2 పిక్చర్స్ యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో ఎప్పుడూ ముందుంటుంది. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో వైవిధ్యమైన సినిమాలను నిర్మిస్తున్నారు వరుస హిట్ చిత్రాలను సొంతం చేసుకుంటున్నారు నిర్మాత బన్నీ వాస్. ఈ బ్యానర్‌లో భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలను జీఏ 2 పిక్చర్స్ ప్రేక్షకులకు అందించింది. తాజాగా ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.9 సినిమా అన్నపూర్ణ గ్లాస్ హౌస్‌లో లాంఛనంగా పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ మూవీలో నార్నే నితిన్ హీరోగా నటిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. టాలెంటెడ్ డైరెక్టర్ చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా ప్రతిష్టాత్మకంగా రూపొందఉన్న ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్ చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తోన్న రెండో సినిమా ఇది. నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుంది. అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూరుస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

నటీనటులు: నార్నే నితిన్, నయన్ సారిక తదితరులు

# హాయ్ నాన్న', ఫస్ట్ లుక్, గ్లింప్స్ విడుదల



నేచురల్ స్టార్ నాని డిఫరెంట్ జోన్ లో వున్నారు. ప్రతిసారీ తన సినిమాల ఎంపికతో సర్ ప్రైజ్ చేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న పాన్ ఇండియా చిత్రానికి కోర్ పాయింట్ గా తండ్రీ-కూతురు భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు. నానికి జోడిగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ముందుగా చెప్పినట్లు ఈ రోజు మేకర్స్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో 'హాయ్ నాన్న' అనే ప్లజంట్ టైటిల్‌ను పెట్టారు. హిందీలో 'హాయ్ పాపా' అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ టైటిల్ లానే ప్లజంట్ గా వుంది .నాని భుజాలపై కూర్చున్న పాప, వెనుక నిలబడిన మృణాల్‌కి ఫ్లయింగ్ కిస్ ఇస్తుంది. నాని, మృణాల్ ఇద్దరూ చేతిలో మొబైల్ ఫోన్లు పట్టుకుని కనిపిస్తున్నారు. నాని బిజీబిజీగా కనిపిస్తుండగా, మృణాల్ తన ముఖంపై అందమైన చిరునవ్వుతో ముద్దును క్యాచ్ చేస్తూ కనిపించారు. నాని లిటిల్ ప్రిన్సెస్ లుక్స్ చాలా అందంగా వుంది. క్యాజువల్ డ్రెస్సింగ్ లో గిరజాల జుట్టు, లేత గడ్డంతో క్లాసీ లుక్‌లో కనిపించారు నాని. బటన్-డౌన్ మ్యాక్సీ డ్రెస్‌లో మృణాల్ అందంగా కనిపించింది. నాని, మృణాల్ చూడముచ్చటగా ఉన్నారు. గ్లింప్స్ విషయానికి వస్తే, మృణాల్ పాప స్నేహితురాలిగా, తర్వాత నాని పాప తండ్రిగా పరిచయం అవుతారు. చివరిగా, ముగ్గురూ లంచ్ కోసం కలుస్తారు, మృణాల్ తనను తాను నానికి పరిచయం చేసుకుని, 'హాయ్ నాన్న' అని పిలవడంతో గ్లింప్స్ ముగుస్తుంది. స్క్రీన్‌పై మంచి పెర్ఫార్మర్స్ ఉన్నప్పుడు, ఎమోషన్ సహజంగానే చక్కగా పండుతుంది. ఇందులో నాని, మృణాల్ లు అద్భుతంగా నటించారు. ప అందరినీ ఆకట్టుకుంది.

నూతన దర్శకుడు శౌర్యువ్ చిన్న గ్లింప్స్ తో మనల్ని భావోద్వేగానికి గురిచేశాడు. హేషామ్ అబ్దుల్ వహాబ్ మనసుని కదిలించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఎమోషన్ జోడించారు. సాను జాన్ వరుగీస్ ఖాఅ మాస్టర్ వర్క్ విజువల్స్‌లో కనిపిస్తుంది. ఓవరాల్ గా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తండ్రీకూతుళ్ల భావోద్వేగానికి భాష అడ్డంకి కాదు. సినిమా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది.వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తుండగా, కోటి పరుచూరి సిఒఒగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో కొంతమంది ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ప్రవీణ్ ఆంథోని ఎడిటర్ గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా, సతీష్ ఈవీవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా పని చేస్తున్నారు.

యూనిక్ స్టోరీ లైన్ తో పూర్తిస్థాయి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.






Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950